ప్రజాశక్తి





మంగళవారం 25 జులై 2023 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా



విజయవాడ బీసెంట్ రోడ్డులో జరిగిన ప్రజాబ్యాలెట్‌లో సిపిఎం నేతలు సిహెచ్.బాబూరావు, దోనేపూడి కాశీనాథ్, బ్యాలెట్లో పాల్గొంటున్న ప్రజలు

వర్షంలోనూ ప్రజా బ్యాలెట్

విద్యుత్ భారాలపై కొనసాగుతున్న ఉద్యమం

ప్రభుత్వాలు ప్రజలపై మోపుతున్న విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం కూడా విజయవాడలో పలుచోట్ల ప్రజా బ్యాలెట్ నిర్వహించారు. బీసెంట్ రోడ్డులోని చేపలమార్కెట్ సెంటర్‌లో నిర్వహించిన ప్రజాబ్యాలెట్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ విద్యుత్ భారాలపై ప్రజలు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాణిగారితోట 17, 18 డివిజన్లు, కృష్ణలంక, 14వ డివిజన్, పటమట, అజిత్‌సింగ్‌నగర్ డాబా కోట్లు సెంటర్, 50వ డివిజన్ మహంతీపురం ఖాదర్ సెంటర్లలో ప్రజా బ్యాలెట్ నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్కచేయక పలువురు విద్యుత్ వినియోగదారులు ప్రజా బ్యాలెట్లో పాల్గొన్నారు. (పూర్తి వివరాలు 8వ పేజీలో)

కలెక్టరేట్లో బైఠాయించి సర్పంచ్‌ల నిరసన


ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : గ్రామ పంచాయతీలకు కేంద్రం ఇచ్చిన ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించడాన్ని నిరసిస్తూ, సర్పంచ్‌ల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎపి పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆధ్వర్యాన సోమవారం నిరసన తెలిపారు. మచిలీపట్నంలోని కృష్ణాజిల్లా కలెక్టరేట్లో జరిగిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ పి.రాజాబాబుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం అక్కడే బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు సర్పంచ్‌లు సమాధానం చెప్పలేకపోతున్నారని అన్నారు. గ్రామ పంచాయితీలకు రాజ్యాంగబద్ధంగా ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకపోగా, 14, 15 వ ఆర్థిక సంఘాల నుండి విడుదలైన నిధులు రూ.8,660 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఇతర అభివద్ధి పథకాలకు మళ్లించిందని విమర్శించారు. అంతేగాక గ్రామ వాలెంటీర్లు, గ్రామ సచివాలయాలను, సచివాలయ కన్వీనర్లు, సారథులను కొత్తగా ప్రవేశపెట్టి సర్పంచ్‌ల హక్కులు, అధికారాలు, విధులు, బాధ్యతలను హరిస్తోందని విమర్శించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు గోలి వసంత కుమార్, గౌరవ సలహాదారు ముల్లంగి రామ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సిఎం జగన్ కొత్త పల్లవి

- మూడు రాజధానుల ప్రస్తావన లేకుండా ప్రసంగం
- అమరావతి అందరిదని వ్యాఖ్య
- పవన్‌పై మంత్రి జోగి, ఎంపీ నందిగం ఘాటు వ్యాఖ్యలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మూడునరేళ్లుగా మూడు రాజధానుల ఏర్పాటు, పరిపాలన వికేంద్రీకరణ గురించి తరచూ ప్రస్తావిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తాజాగా అమరావతి అందరిదని, ఇక మీదట సామాజిక రాజధానిగా అమరావతి కొనసాగుతుందని ప్రకటించారు. తుళ్లూరు మండలం వెంకటపాలెంలో సోమవారం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. మే 26న సిఎం జగన్ ఇదే గ్రామంలో, ఇదే స్థలంలో ఇళ్ల స్థలాలు పంపిణీ సభలో పాల్గొన్నారు. తిరిగి జులై 24న ఈ స్థలాల్లో ఇళ్లనిర్మాణానికి మంగళగిరి మండలం కృష్ణాయపాలెంలో శంకుస్థాపన చేశారు. వెంకటపాలెం సభలో సిఎం మాట్లాడుతూ 50 వేలమంది పేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టడం ద్వారా ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. మూడేళ్లుగా ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా, రెండు నెలలుగా ఇళ్లు కట్టనివ్వకుండా టిడిపి నాయకులు అన్ని స్థాయిల్లో ప్రయత్నాలు చేశారని అన్నారు. రాజధాని అంటే అన్ని తరగతులు వారు నివశించాలనే ఆలోచనకు చంద్రబాబు దూరంగా ఉన్నారని, అందుకే పేదలకు ఇళ్ల స్థలాలిస్తే డెమోగ్రఫికల్ ఇన్‌బ్యాలెన్సు వస్తుందంటూ కోర్టులను ఆశ్రయించారని విమర్శించారు. తాను పేదల తరుపున నిలబడి వారి కోసం పోరాడి పెత్తందారులపై విజయం సాధించానని అన్నారు. అమరావతిలో 50 వేల కుటుంబాలు రావడం వల్ల సామాజిక, ఆర్థిక అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ పెత్తందార్ల కోటలను బద్దలు కొట్టి, పేదల పక్షాన నిలిచి, సుప్రింకోర్టు దాకా వెళ్లి వారిని గెలిపించిన జగనన్నకు అందరూ మద్దతివ్వాలన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను వ్యక్తిగతంగా దూషించారు. తీవ్ర పదజాలంతో విమర్శలు చేశారు. బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేశ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. సామాన్యుల ఆకలి, పేదవాడి బాధ సిఎం జగన్‌కు తెలిసినంతగా ఎవరికి తెలియదన్నారు. గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సిఆర్‌డిఎ పరిధిలో 1402.58 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన 25 జగనన్న కాలనీల్లో 50,793 మందికి ఇంటి పట్టాలను సిఎం పంపిణీ చేశారని, రెండు నెలలు కూడా తిరగక ముందే లబ్దిదారులందరికి ఇంటి నిర్మాణ మంజూరు పత్రాలను అందించారని చెప్పారు. లబ్దిదారులందర్నీ ఇంటి నిర్మాణాల ఆప్షన్ల గురించి వివరాలు సేకరించి ఎక్కువ మంది ఆప్షన్ 3ని ఎంపిక చేసుకోవడంతో ఇంటి నిర్మాణాలకు సంబంధించి కాంట్రాక్టర్లను ఎంపిక చేసి ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు.



వెంకటపాలెంలో ఇళ్ల అనుమతి పత్రాలను పంపిణీ చేస్తున్న సిఎం జగన్

సిఆర్‌డిఎ పరిధిలో 25 లేఅవుట్లలో విద్యుత్ సదుపాయాలకు రూ.326.51 కోట్లు, ఇళ్ల నిర్మాణాల కోసం తాత్కాలిక నీటి సరఫరా కొరకు రూ.31.79 కోట్లు, అనుసంధాన రహదారుల ఏర్పాటుకు రూ.7.61 కోట్లతో పనులు చేపట్టినట్లు వివరించారు.

పైలాన్ ఆవిష్కరణ

వెంకటపాలెం సభకు గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన లబ్ధిదారులు, వైసిపి కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. తొలుత మంగళగిరి మండలం కృష్ణాయపాలెం మూడు లే అవుట్లలో చేపట్టిన ఇళ్ల నిర్మాణానికి సంబంధించి పైలాన్ ఆవిష్కరించారు. లే అవుట్‌లో ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సామాజిక మౌలిక సౌకర్యాలకు సంబంధించి రూ.73.74 కోట్లతో 11 అంగన్‌వాడీ కేంద్రాలు, 11 పాఠశాలలు, 11 డిజిటల్ లైబ్రరీలు, 12 ఆసుపత్రుల భవనాల నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. లే అవుట్ల పరిధిలో పచ్చదనాన్ని పెంపొందించే కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. అనంతరం లే అవుట్‌లో లబ్ధిదారు ఈపూరి జీవరత్నంకు సంబంధించి నిర్మించిన ఇంటిని ముఖ్యమంత్రి ప్రారంభించి, పరిశీలించారు. ఆ కుటుంబాలకు ఇంటి మంజూరు పత్రాలను ఇచ్చారు. గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన లబ్ధిదారులతో సిఎం గ్రూపు ఫొటో దిగారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, విడదల రజని, అంబటి రాంబాబు, రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, గృహ నిర్మాణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, పురపాలిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, సీఆర్డీఏ కమీషనర్ వివేక్ యాదవ్, ఎన్ టీ ఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీ రావు, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి. విజయ్ కుమార్ రెడ్డి, శాసన మండలి సభ్యులు తలశిల రఘురాం, రుహుల్లా, ఎంఎల్ఏలు మల్లాది విష్ణు, వెల్లంపల్లి శ్రీనివాస్, సామినేని ఉదయభాను, విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, ఎన్ టీ ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్‌తోపాటు గుంటూరుజిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

బాలిక కుటుంబానికి మంత్రుల పరామర్శ

రూ.10 లక్షల చెక్కు అందజేత

పామర్రు: కష్ణా జిల్లా పామర్రు మండలం నిభాను పూడిలో అత్యాచారానికి గురై మరణించిన బాలిక కుటుంబ సభ్యులను సోమవారం రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత, మంత్రి జోగి రమేష్, ఎంఎల్ఎ కైలే అనిల్ కుమార్, కలెక్టర్ రాజా బాబు పరామర్శించారు. బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ప్రభుత్వం తరపున తక్షణ సహాయంగా రూ.10 లక్షల చెక్కును అందజేశారు. బాలికపై అత్యాచారం జరగడం బాధాకరమని, ఇలాంటి పరిస్థితులు ఏ కుటుంబానికీ రాకూడదని మంత్రి తానేటి వనిత ఆవేదన వ్యక్తంచేశారు. నిందితులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఇలాంటి దురదష్టకర ఘటనలపై రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి జోగి అన్నారు.



ముంపులో పొలాలు

వర్షం నీరు ఎగదన్నిన వైనం

జిల్లాలో 1567.4 మిమీ వర్షపాతం నమోదు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి, గుడ్లవల్లేరు, ఉయ్యూరు, కంచికచర్ల :

కాల్వలు, డ్రైన్లకు సకాలంలో మరమ్మతులు నిర్వహించకుండా ప్రభుత్వ నిర్లక్ష్యం వహించడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. ఆదివారం సాయంత్రం నుంచి కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కాల్వలు, డ్రైన్లు పొంగి పొర్లుతున్నాయి. వర్షం వరి పొలాలను ముంచెత్తుతోంది. మొవ్వ, ఘంటసాల, గూడూరు, పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను, పామర్రు తదితర మండలాల్లో 9,620 ఎకరాల వరకు వరి పొలాలు ముంపుకు గురైనట్లు సమాచారం. కాల్వలు, డ్రైన్లు పూడిపోవడంతోనే వర్షం నీరు పారడంలేదు. దీంతో తమ పొలాలు ముంపుకు గురవుతున్నట్లు రైతులు వాపోతున్నారు. ముంపుకు గురైన వరిని తిరిగి నాటుకోవడానికి ఎకరానికి రూ.6 వేల వరకూ ఖర్చు పెట్టాల్సి వస్తుందని రైతులు చెబుతున్నారు. (మిగతా 6లో)

వడ్లమన్నాడులో ముంపునకు గురైన పొలాలు





అవిరిపూడిలో ముంపుకు గురైన వరి పొలాలు

ఉధృతంగా మునేరు ప్రవాహం

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వైరా, కట్టలేరు, మునేరులకు వరద ప్రవాహం పెరిగింది. కీసర బ్రిడ్జి వద్ద మునేరు ఉధృతం గా ప్రవహి స్తోంది. సోమవారం మునేరు నుండి 8 వేల క్యూసెక్కుల నీరు కృష్ణా నదిలో కలిస ి నట్లు సిడ బ్ల్యుసి అధికా రులు తెలిపారు.



రైతులను ఆదుకోవాలి : ఎపి కౌలు రైతు సంఘం

వారంరోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు ముంపుకు గురయి నష్టపోయిన రైతులను, కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపి కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.శివనాగేంద్రం, జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణ కోరారు. సోమవారం మచిలీపట్నంలోని జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో వారు మీడియాతో మాట్లాడుతూ ముంపునకు గురైన పొలాల్లో తిరిగి విత్తుకునేందుకు రైతులకు, కౌలు రైతులకు ఇన్‌పుట్ సబ్సీడీపై వరి (మిగతా 6లో)

'భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు'



మాట్లాడుతున్న ఎసిపి జనార్ధన్ నాయుడు

ప్రజాశక్తి - నందిగామ : మాదకద్రవ్యాలకు బానిసై విద్యార్థులు బంగారు భవిష్యత్తు నాశనం చేసుకో వద్దని నంది గామ ఎసిపి జనార్ధన్ నాయుడు పేర్కొన్నారు. ఏసిపి జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో నంది గామ చైతన్య ఏసి కళాశాల ఆవరణలో సోమవారం విద్యార్థులకు మాదకద్రవ్యాల వాడకంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎసిపి జనార్ధన్ నాయుడు మాట్లాడుతూ నేటి యువత మాదకద్రవ్యాలకు వెంటనే ఆకర్షణకు లోనై చెడు వ్యసనాలకు బానిసలై బంగారం లాంటి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు, యువత ట్రాఫిక్ రూల్స్‌పై కూడా అవగాహన పెంచుకోవాలని లైసెన్స్ లేకుండా విద్యార్థులు ద్విచక్ర వాహనం నడపకూడదని తెలిపారు. అతివేగంగా వాహనాలు నడపకూడదని రోడ్ సేఫ్టీ రూల్స్ కూడా తెలుసుకోవాలని ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి అని వారికి సూచించారు. తల్లిదండ్రుల కష్టానికి మీరిచ్చే ప్రతిఫలం వారికి అండగా ఉండటం అని సిఐ హనీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సోమేశ్వరరావు, కాలేజ్ ప్రిన్సిపల్ అమరనని కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

డోర్ టు డోర్ వెరిఫికేషన్

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ 7వ వార్డులో బూత్ లెవల్ ఆఫీసర్లు డోర్ టు డోర్ ఓటర్ వెరిఫికేషన్ సోమ వారం నిర్వహించారు. ఈ వెరిఫికేషన్‌లో ఆధార్ కార్డు లోని డోర్ నెంబర్స్ మిస్టేక్స్, డెత్ వెరిఫికేషన్ ఏజ్ మిస్టేక్స్, ఆధార్ కార్డులను డోర్ నెంబర్ అనేక రకమైన ప్రాబ్లమ్స్ సరి చేశారు. కొత్తగా పెట్టుకోవలసిన ఓట్లపై అవగాహన కల్పించి నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ వెరిఫికేషన్‌లో బూత్ లెవల్ ఆఫీసర్లు రామకోటి, బూత్ లెవల్ ఏజెంట్, బెజవాడ రాజశేఖర్ పాల్గొన్నారు.

వనమహోత్సవం

ప్రజాశక్తి- నందిగామ : రైతు పేటలో గల నందిగామ నారాయణ ఈ టెక్నో స్కూల్లో ప్రిన్సిపాల్ కుమారస్వామి ఆధ్వర్యంలో సోమవారం వన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాధాన్యతను తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కుమారస్వామి మాట్లాడుతూ మొక్కలు పెంచడం, చెట్లు పెంచడం వలన పర్యావరణ సమతుల్యత కాపాడబడుతుందని ఇది మనందరి బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.జి.య.మ్.హరీష్, ఆర్ఐ పవన్ కుమార్, ప్రిన్సిపాల్ కుమారస్వామి, వైస్ ప్రిన్సిపల్స్ స్వప్న, పాల్గొన్నారు.

'బలవంతంగా వైసిపి కండువా వేశారు'

ప్రజాశక్తి- నందిగామ : నా మెడలో బలవంతంగా వైయ స్సార్‌సిపి కండువా వేశారని ఇటీవల వైయస్సార్ సిపిలో చేరి, తర్వాత దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న షేక్ సైదా(బిజెపి) ఆరోపించారు. నందిగామ శివారు ఆర్ఎస్ గార్డెన్స్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో సైదా మాట్లాడుతూ తాను తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు తెలుసుకున్న వైసిపి నాయకులు తన వద్దకు వచ్చి ఎంఎల్‌ఏ మాట్లాడుతారని చెప్పి కారులో తీసుకుని పోయి, తరువాత విజయవాడలోని ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ ఇంటికి తీసుపోయారని సభాముఖంగా తెలిపారు. అప్పటికి తాను తెలుగుదేశం పార్టీలో చేరుతానని తంగిరాల సౌమ్యకు మాట ఇచ్చానని చెప్పినా వినకుండా తన మెడలో వైయస్సార్ సిపి కండువా వేసారని తెలిపారు. నామినేటెడ్ పదవి ఇస్తామని చెప్పారని తెలిపారు. సౌమ్యకు ఇచ్చిన మాట ప్రకారం తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు.

ఆదాయమార్గంగా పాడి పరిశ్రమ

ప్రజాశక్తి - తిరువూరు : ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు పాడి పరిశ్రమ ఎంతో లాభదాయకంగా, ఆదాయ మార్గంగా ఉందని కష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. లక్ష్మీ పురం పాల శీతల కేంద్రం పరిధిలోని చింతలపాడు, కొమ్మిరెడ్డిపల్లి పాల ఉత్పత్తి దారుల సహకార సంఘాలను అయన సోమవారం సందర్శించారు. ఈ సందర్భగా అయన మాట్లాడుతూ దేశంలో కరోనా సమయంలో కూడా యువత ఎక్కువమంది పాడి పరిశ్రమ వైపు మొగ్గు చూపారన్నారు. కష్ణా మిల్క్ యూనియన్ కూడా రైతుల ఆలోచనలకు అనుగుణంగా గిట్టుబాటు ధర రూ.80 లు చెల్లించామని తెలిపారు. పాడి పశు వులను రైతులు ఎలా పోషించుకోవాలో, వాటికి సకాలంలో దాణా, క్యాల్షియం ఏ విధంగా పెట్టాలో, గేదెలకు నత్తల టాబ్లెట్ వల్ల కలుగు లాభాలను వివరించారు.


ఇంటర్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం

వర్షంలో సైతం నిరసన దీక్ష

ప్రారంభించిన పిడిఎఫ్ ఎంఎల్‌సి లక్ష్మణరావు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచితంగా ఇవ్వాలని, ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని, మధ్యాహ్న భోజనం అమలు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా 8 గంటలు నిరసన దీక్షలో భాగంగా సోమవారం విజయవాడలోనీ ధర్నాచౌక్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 8 గంటల నిరసన దీక్షలను శాసన మండలి సభ్యులు. కె.యస్.లక్ష్మణరావు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్ దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం కూడా సమస్యలు పరిష్కరించకుండా మొద్దు నిద్ర వహిస్తుందని విమర్శించారు. కళాశాలలు ప్రారంభం అయి రెండు నెలలు కావస్తున్నా ప్రభుత్వం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇంటర్మీడియట్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎం.సోమేశ్వరరావు,జిల్లా కార్యదర్శి సి.హెచ్ వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటేశ్వరరావు, శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ ఏ.కమల మద్దతు తెలియజేశారు.ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎస్.కే జాహిద, ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు జి.గోపినాయక్, జిల్లా కమిటీ సభ్యులు కుమారస్వామి, రాజు, మన్మధ, విజయవాడ నగర నాయకులు పూర్ణచంద్రిక , రిజ్వాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

'మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలి'



మాచవరంలో...

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మణిపూర్‌లో మతం పేరుతో మారణహోమాన్ని సష్టిస్తున్న మత ఉగ్రవాదాన్ని అణచి వేయాలని డిమాండ్ చేస్తూ మైలవరం జర్నలిస్టులు మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. మణి పూర్‌లో శాంతి నెలకొల్పాలని డిమాండ్ చేస్తూ ఇబ్రహీంపట్నం పాతగేట్ నుండి రింగ్ సెంటర్ వరకు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వ హించారు. జర్నలిస్టులు నిర్వహించిన శాంతి ర్యాలీకి వైసీపీ, జనసేన, సిపిఎం పార్టీల నేతలు సంఘీభావ మద్దతు ప్రకటిం చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు విఠల్, జన సేన రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజక వర్గ ఇం చార్జ్ అక్కల గాంధీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోలా అజయ్, ఉపాధ్యక్షులు సత్య, కోశాధికారి రాఘవులు, సభ్యులు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

మైలవరం : మణిపూర్‌లో మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించి బాధితులకు రక్షణ కల్పించాలని యుటిఎఫ్ మైల వరం మండల అధ్యక్షురాలు ఎం.శ్రీలక్ష్మి ప్రధాన కార్యదర్శి వాడపల్లి వసంతరావు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటన యావత్ భారతదేశం తలదించుకునేలా ఉందని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అసమర్ధత కారణంగానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ దోషులను వెంటనే శిక్షించి శాంతి నెలకొల్పాలని డిమాండ్ చేశారు.

వన్‌టౌన్ : ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో సోమవారం పాతబస్తీ పంజా సెంటర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి ఖాదర్ బాషా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు సలీం, విజయ వాడ అర్బన్ కార్యదర్శి అజాజ్, ఏఐఎ ఫ్‌డివై రాష్ట్ర అధ్యక్షులు సుభాని, గిరిజన నాయకుడు జటా వత్ రామారావునాయక్, పాల్గొన్నారు.

విస్సన్నపేట: విస్సన్నపేటలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం సిపిఎం ఆధ్వర్యంలో విద్యార్థులతో నిరసన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల జ్ఞాన రత్నం మండల కమిటీ సభ్యులు గద్దల రామకష్ణ మహిళా సంఘం అధ్యక్షు రాలు వినుకొండ రంగా రాణి కొంగర బ్రహ్మం బహుజన నాయకులు జయ రాజ విద్యార్థులు పాల్గొన్నారు.

విజయవాడ : మాచవరం, అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నుండి కెవిపిఎస్ ఆధ్వర్యంలో ప్రదర్శన' నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ధర్నా చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమానికి కెవిపిఎస్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్రమాల్యాద్రి,సజీవ సాక్షి సమూహం చర్చి పాస్టర్ యారం దానియేలు, క్రిస్టమస్ పండుగ నిర్వా హక కంటి అధ్యక్షులు జి.వరప్రసాద్ జమాయత్ మసీద్ పెద్దలు రిజ్వాన్, దళిత అభ్యుదయ సమైక్య పెద్దలు కొసనం కోటేశ్వరరావు, స్థానిక మహిళలు ఈ ప్రదర్శనలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల శ్రీనివాస్, జి అరుణ, జిల్లా కమిటీ సభ్యులు కర్రి మోజేష్, ఐద్వా నాయకులు పాల్గొన్నారు.


వన్‌టౌన్‌లో...



విస్సన్నపేటలో...



ఇబ్రహీంపట్నంలో...

కౌలు రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించాలని వినతి


వినతిపత్రం ఇస్తున్న రైతులు, నాయకులు

ప్రజాశక్తి - ఎ.కొండూరు : 2021లో ఏ.కొండూరులోని కోపరేటివ్ సహకార సంఘం ద్వారా ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రావలసిన ధాన్యం డబ్బులు ఇప్పటి వరకు చెల్లించలేదని సోమవారం రైతు సంఘం కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో విజయవాడలోని రాష్ట్ర ఆహార సంస్థ కార్యాలయం వద్ద రైతులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి టీవీ ఆంజనేయులు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమాలు సైదులు మాట్లాడుతూ ధాన్యం డబ్బులు రావలసిన రైతులు అందరూ కౌలు రైతులేనని ఇప్పటివరకు చెల్లించకపోవడం వల్ల వారు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ధర్నా అనంతరం వీరు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సివిల్ సప్లై మేనేజర్ శిరీషకు అందజేరు. ఈ సందర్భంగా ఆమె వారం రోజుల్లో సమస్యను పరిష్కరించి రైతులకు డబ్బులు అందేలా చర్యలు తీసుకుంటానని చెప్పినట్లు ఏ.కొండూరు మండల రైతు సంఘం కార్యదర్శి ఆళ్ళ అమ్మిరెడ్డి కౌలురైతు సంఘం కార్యదర్శి పి.అనంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవులు రైతులు సుందరావు శాంతి రేఖ క్రాంతి రేఖ శ్రీనివాసరావు కేవళ్ల బి.రాము నాగేంద్రమ్మ సోమిలి తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ బోనాలు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం జొన్నలగడ్డ గ్రామంలో రజకులు ముత్యాలమ్మ బోనాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కనకతప్పట్లతో బోనాలు ఊరేగింపు చేశారు. పూర్వకాలం పద్ధతిలో మట్టికుండల బోనాలు సమర్పించారు.

పాదయాత్ర చేస్తున్న
కొలికపూడికి స్వాగతం

ప్రజాశక్తి కంచికచర్ల : ఒకే రాష్ట్రం – ఒకే రాజధాని నినాదంతో హైదరాబాద్ నుంచి అమరావతికి 'రాజధాని టు రాజధాని 'పాదయాత్ర చేస్తున్న అమరావతి పరిరక్షణ సమితి కన్వీనర్ కొలికపూడి శ్రీనివాస్‌కు సోమవారం కంచికచర్ల మండలం కీసర గ్రామంలో స్థానిక టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, నందిగామ ఎమ్మెల్యే కీసర, కంచికచర్ల, పరిటాల గ్రామాల్లో నాయ కులు కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ నన్న పనేని లక్ష్మినారాయణ,నాయకులు పాల్గొన్నారు.

ఐదుగురికి జైలు శిక్ష

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. 3వ ట్రాఫిక్ పోలీసు వారు 05 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను ఏడవ అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్‌లో ప్రవేశపెట్టగా, జడ్జ్ కె.సురేష్ బాబు పలువురికి నాలుగు రోజుల దగ్గర నుంచి 34 రోజుల వరకు జైలు శిక్ష, రూ.పది వేలుచొప్పున జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని కోరారు.

శ్రద్ధగా చదివితే ఉన్నతస్థాయికి...

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: చదవటానికి పేదరికం అడ్డంకి కాదని, మంచి మనస్సు ఉండాలని, ప్రతి ఒక్క విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మండల విద్యాశాఖాధికారిగా పదోన్నతిపై వచ్చిన ఎల్.చిట్టిబాబు కోరారు. ధర్మవరప్పాడు తండా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు వచ్చిన ఆయనన్ను ప్రధానోపాధ్యాయురాలు కసుకుర్తి మంగతాయమ్మ, ఉపాధ్యాయులు సత్కరిం చారు. ఈ సందర్భంగా చిట్టిబాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అనంతరం ప్రధానో పాధ్యా యురాలు, ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు ధర్మవరప్పాడు పాఠశాల నుండి బదిలీపై బూదవాడ వెళ్ళిన తెలుగు పండిట్ లాహెూరి హనుమంతుని ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు పర్చా లక్ష్మణరావు, బాలాజీ, ఉపాధ్యా యునులు సుజాత, ఆరోగ్య మేరి, దయామణి, వసంత, పల్లవి, విద్యా కమిటీ ఛైర్మన్ ధారవత్ తావురియా, సచివాలయం సెక్రటరీ సైదా, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరి, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీ నివాస్ రాజు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న మద్దినేని

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను ప్రపంచ జూనియర్ రైఫిల్ షూటింగ్ ఛాంపి యన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించిన షూటర్ మద్దినేని ఉమామహేష్ సోమవారం అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన వీరికి ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

15లోగా కాల్వలు, డ్రైన్ల ప్రక్షాళన : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో పలు ప్రాంతాల్లోని పంటకాలవలు, డ్రెయిన్లలో గుర్రపు డెక్క తూడు పేరుకుపోయి అధ్వానంగా మారడంతో పాటు సాగు నీటికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని, ఆగస్టు 15 వ తేదీ లోపు కాలువలు, డ్రైన్ల ప్రక్షాళన ఎట్టి పరిస్థితుల్లోనూ జరగాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో జల వనరుల శాఖ సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ సాగు నీటి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తూడు తొలగింపు పనులను జిల్లా మొత్తం ఒకేసారి చేపడితే ఫలితం ఉంటుందన్నారు. అరకొర పనుల వలన ఫలితం లేకపోగా స్పందన కార్యక్రమంలో ఫిర్యాదులు పలు ప్రాంతాల ప్రజల నుండి అందుతున్నాయని తెలిపారు. కాల్వల్లో గుర్రపు డెక్క తొలగించిన కొన్ని రోజులకే మళ్లీ వస్తుందని, కాల్వల్లో నీరు ఉండని సమయంలో గుర్రపు డెక్క, కిక్కిస, తూడు తొలగింపునకు శాశ్వత చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. పంట కాల్వల్లో, డ్రెయినేజీల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. త్రాగునీరు, సాగునీరు, ఆక్వా, పరిశ్రమలు ఒక క్రమంలో నీటి విడుదల జరగాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో త్రాగు, సాగు నీరుకు ఇబ్బంది లేని విధంగా అవసరమైన చోట క్రాస్ బండ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాలువల ప్రక్షాళనకు సంబంధించి జరుగుతున్న పనులపై ఏ రోజుకా రోజు సమాచారాన్ని వాట్సప్ గ్రూపులో పొందుపరచాలని కలెక్టర్ సూచించారు. ఎన్ని పనులు జరిగాయి అనేది ఖచ్చితమైన నివేదిక అందులో తప్పక వివరించాలని ఇరిగేషన్ ఎస్ఈ కు సూచించారు. ట్రూ ప్రజెంటేషన్‌ను సింపుల్ స్టేట్మెంట్లుగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో విజయవాడ ఇరిగేషన్ సర్కిల్ సూపరెంటెంట్ ఇంజనీర్ టిజేఎం ప్రసాద్‌బాబు, డ్రైనేజ్ ఈఇ వై. విజయలక్ష్మి, కష్ణా సెంట్రల్ డివిజన్ పివిఆర్ కృష్ణారావు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించని ఎంఎల్ఎ ఎందుకు? : వర్ల

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): నియోజకవర్గం మొత్తం సమస్యలతో సతమతమవుతుంటే.. ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించలేని ఎమ్మెల్యే అనిల్ ఉంటే ఎంత.. లేకుంటే ఎంత అని పామర్రు టీడీపీ ఇంఛార్జి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. రోడ్లపై గుంతలతో ప్రజలు అవస్థలు పడుతున్నరని. రోడ్లపై మురుగు చేరి, ఆ మురుగు ఇళ్లలోకి చేరి ప్రజలు అష్టకష్టాలు పడుతున్న పెదమద్దాలి గ్రామంలోని అంబేద్కర్ కాలనీ వాసుల సమస్యల్ని పరిష్కరించాలంటూ సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ ఓట్లు దండుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజలు పడుతున్న అవస్థల పరిష్కారంపై లేదా అని ప్రశ్నించారు. ఓట్లు దండుకుని సమస్యలు పరిష్కరించని ఎమ్మెల్యే గ్రామంలోకి రావొద్దంటూ ప్రజలు బ్యానర్ పెట్టారంటే.. ఆయన పనితీరు ఎలా ఉందో అర్థమవుతోందన్నారు. ఇప్పుడైనా కలెక్టర్ సమస్యల పరిష్కారం పట్ల దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

మౌనికశ్రీ కేసులో నిందితులను శిక్షించాలి : ఐద్వా

ప్రజాశక్తి-పామర్రు: నిమ్మకూరు హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న మౌనిక శ్రీ హత్యకు కారకులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఐద్వా నాయకులు డిమాండ్ చేశారు. పోలీసులు నిష్పక్షపాతంగా కేసును దర్యాప్తు చేసి నిందితులను పట్టుకోవాలని కోరారు. చట్టప్రకారం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని, రెండు ఎకరాల భూమి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి బి.కీర్తి. జిల్లా ఉపాధ్యక్షులు పి.రజిని, నాయకులు జిఎన్ఎస్ కుమారి, ప్రజాసంఘాల నాయకులు ఒడుగు గంగాధర్ ప్రసాద్, ఎం విల్సన్, కె.నాగభూషణం, ఐ.రాజు డిమాండ్ చేశారు.

డ్రెయిన్ల పరిశీలన

ప్రజాశక్తి - గూడూరు: ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు ఇబ్బంది కలగకుండా లజ్జబండ డ్రైనేజీలో గుర్రపుడెక్క, చెత్తను తొలగించాలని డిఇ మురళి తెలిపారు. సోమవారం గూడూరు గ్రామ పరిధిలోని లజ్జబండ, శారదాయపేట డ్రైన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు సంగా మధుసూధనరావు, పెడన మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గరికపాటి చారుమతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి.-గన్నవరం: సంపాదించిన దానిలో ఎంతో కొంత సమాజం కోసం, పేదలకు దానం చేస్తే లభించే తృప్తి వేరని, విద్యార్థుల భవిష్యత్తుకు వివిధ రూపాల్లో చేసే దాతత్వం స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గంలోని పేద విద్యార్థులు 15 మందికి రూ.5 లక్షలు ఫీజుల కింద సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి వల్లభనేని రమేష్ చంద్ చెప్పిన మాటతో..ప్రభుత్వ, ప్రైవేట్, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సహాయం చేసి వారి భవిష్యత్తుకు చేయూతఅందిస్తున్నట్లు తెలిపారు.సంపాదించిన దాంట్లో కొంత సమాజానికి ఇవ్వాలని చెప్పేవారు. రైతు కుటుంబానికి చెందినప్పటికీ తండ్రి మాటను స్ఫూర్తిగా తీసుకుని ఎంతోమంది జీవితాలను నిలబెట్టేందుకు భారీ మొత్తంలో



సహాయం చేయడం వల్ల ఎంతో సంతృప్తి కలుగుతుంది. తన తల్లిదండ్రులుసమాజానికి ఇవ్వాలని చెప్పేవారన్నారు. మాటను ఆచరిస్తూ చిన్న నాటి నుండి అలా ప్రతి సంవత్సరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు, వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న వారికి లక్షల్లో సాయం అందించారు. తల్లిదండ్రులను కోల్పోయిన ఆభాగ్యలకు విద్య అందించి జీవితాన్ని తీర్చిదిద్దేందుకు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

'పిఎం యశస్వి'కి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో అర్హత కలిగిన 9వ, 10వ తరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుచున్న బిసి, తుల కులాలకు చెందిన విద్యార్థులు పీయం యశస్వి ఉపకార వేతనములు పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికారిత అధికారి, ఏ.శ్రీనివాసరావు తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఆగష్టు పదో తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2.50 లక్షలకు మించరాదన్నారు. నేషనల్ టెస్ట్ ఏజెన్సీ వారు సెప్టెంబర్ 29వ తేదీన పరీక్ష నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేస్తారన్నారు. పూర్తి వివరాలకు https://yet.nta.ac.in వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

టిడిపితోనే మహిళా సంక్షేమం సాధ్యం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): మచిలీపట్నం 50 డివిజన్‌లో మహాశక్తి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. టిడిపి మచిలీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, కొనకళ్ల నారాయణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా నాయకురాలు వైసిపి అరాచకాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ పన్నుల రూపంతో ప్రజలను జలగలా పట్టిపీడిస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందదన్నారు. దీపం పథకం పేరుతో ఉచితంగా ఏటా 3 గ్యాస్ సిలిండర్లు. అక్క చెల్లెమ్మలందరికి ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను మహిళా సంక్షేమం కోసం



టిడిపి మేనిఫెస్టోలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షురాలు లంకిశెట్టి నీరజ, ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ విజయలక్ష్మి, పట్టణ మహిళా అధ్యక్షురాలు వసంతకుమారి, డివిజన్ ఇంచార్జ్ పడమట నాగరాజు, మహిళా నాయకురాలు కొరెడ్ల సుశీల, మద్దాల లక్ష్మీ నాంచారమ్మ, నారగాని వాణి, సులోచన, మొదుగుమూడి పద్మ, పావని, కె.రాజేశ్వరి, సంపూర్ణ, శాంతి పాల్గొన్నారు.

మట్టి బకాసురుల నుండి బందరును కాపాడండి

కలెక్టర్‌కు మాజీ మంత్రి కొల్లు వినతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): మట్టి బకాసురల నుండి బందరును కాపాడాలని మాజీమంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర సోమవారం జిల్లా కలక్టర్ పి.రాజాబాబును స్పందన కార్యక్రమంలో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మచిలీపట్నం మండలం మంగినపూడి, తపసిపూడి, శిరివెళ్ళపాలెం, గోపువానిపాలెం, మేకవాని పాలెం, కరగ్రహారం గ్రామ పంచాయితీల పరిధిలోని సిఆర్‌జడ్-1 పరిధిలో వైసిపి నాయకులు అక్రమంగా వేలాది ట్రక్కుల మట్టిని, ఇసుకను తవ్వి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ విషయంపై అధికారులందరికీ ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. సముద్రం ఆటుపోట్ల నుండి గ్రామాలకు రక్షణగా ఉన్న మడ అడవులు, బీచ్ శాండ్, మట్టి, ఇసుకను అధికార పార్టీ వారు యథేచ్ఛగా తవ్వేస్తుంటే స్థానికంగా ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. బీచ్ శాండ్‌లో టిటానియం, ఇల్మెన్కెట్, రూటిల్,



జిర్కాన్, సిల్లిమన్కెట్, గార్నెట్ వంటి అరుదైన ఖనిజ సంపద నిక్షిప్తమై ఉన్నందున, ఒక్కో టిప్పర్‌ను సుమారు రూ.2 లక్షల వరకు విక్రయిస్తున్నారని తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎంవి బాబాప్రసాద్, మాజీ ఎంపిపి కాగిత వెంకటేశ్వరరావు, మాజీ జడ్‌పిటిసి లంకే వెంకటేశ్వరావు, ఇలియాస్ పాషా, గోపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విపత్తు నిర్వహణపై శిక్షణ

ప్రజాశక్తి-గన్నవరం: చైల్డ్ సెంట్రిక్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ సెంటర్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (సౌత్ క్యాంపస్) ఆధ్వర్యంలో కొండపావులూరు ఎన్డీఆర్ఎఫ్ లో ఐదు రోజుల పాటు జరిగే 'విపత్తు రిస్క్ మేనేజ్‌మెంట్-వాతావరణ మార్పుల అనుకూలత'పై శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ శిక్షణలో పోలీసు, విద్య, అగ్నిమాపక శాఖ నుండి సుమారు 45 మంది అధికారులు హాజరయ్యారు. ఎన్ఐడిఎం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేంద్ర రత్నూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో ఎన్ఐడిఎం ప్రాజెక్ట్



డైరెక్టర్ సంతోష్‌కుమార్ మార్గదర్శకత్వం వహించారు. కమాండెంట్ జాహిద్ ఖాన్, 10వ బెటాలియన్ కల్నల్ పిఎస్ రెడ్డి, సీనియర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కుమార్ రాకా తదితరులు పాల్గొన్నారు.

విజయలక్ష్మి మృతికి సంతాపం

ప్రజాశక్తి-పెదపారుపూడి: మాజీ ఎంపీపీ, టిడిపి సీనియర్ నాయకురాలు కాజా విజయలక్ష్మి (85) గుండెపోటుతో సోమవారం మృతిచెందారు. ఆమెకు ఓ కుమారుడు ఉన్నారు. టిడిపి స్థాపించిన నాటి నుంచి ఆమె మహిళా అధ్యక్షురాలుగా ఉంటూ అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విజయలక్ష్మి భౌతికకాయాన్ని టిడిపి మండల అధ్యక్షుడు చలసాని రమేష్‌చౌదరి (చంటి), పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి వర్ల కుమార్‌రాజా, మాజీ ఎంపీపీ పునుకొల్లు వెంకటరత్న ప్రసాద్, గుండపనేని శ్రీనివాసరావు కూచిపూడి సుబ్బయ్య గొరిపర్తి రవికుమార్, మసి ముక్కు రాంబాబు, దానబోయిన వెంకటనారాయణ, జాస్తి రామచంద్రరావు, దూళ్ళ జమ్మి బాబు, కలపాల కిషోర్, సజ్జ శివకుమార్, గారపాటి నాగబాబు, కష్ణాజిల్లా తెలుగు మహిళా అధికార ప్రతినిధి మైనేని ఇందిరా, లాజరస్, చెరుకూరి విజయ్‌కుమార్, నత్త వాణి సందర్శించి నివాళు లర్పించారు. విజయలక్ష్మి అంతిమయాత్ర బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



భూసార పరీక్షలతో రైతులకు ప్రయోజనం

ప్రజాశక్తి-ఘంటసాల : భూసార పరీక్షలు చేయించుకోవటం ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం ఉంటుందని కషి విజ్ఞాన కేంద్రం సస్యపోషణ విభాగం శాస్త్రవేత్త డా.ఎం. వెంకట లక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకంపై శిక్షణ కల్పించి, భూసార పరీక్ష విశ్లేషణ పత్రాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకట లక్ష్మి మాట్లాడుతూ 250 మట్టి నమూనాలు వివిధ గ్రామాల్లో ఎన్ఎఫ్ఎల్ సహకారంతో మట్టిని సేకరించి భూసార పరీక్షలు చేశామన్నారు. భూసార పరీక్షల ద్వారా ప్రధాన పోషకాలు, సూక్ష్మపోషకాలు, ఎంత మోతాదులో ఉన్నాయో, లోపాలు, సవరణ చర్యలకు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డా.పి.శ్రీలత, నేషనల్ ఫెర్టిలైజర్ లిమిటెడ్ ఏరియా మేనేజర్ వంశీకష్ణ, కెవికె శాస్త్రవేత్త డా.వి. మంజు వాణి, డా.కె.రేవతి, డా.బి.నవీన్ కుమార్ పాల్గొన్నారు.

గుర్రం జాషువాకు ఘన నివాళి

ప్రజాశక్తి-ఉయ్యూరు : పద్మభూషణ్ గుర్రం జాషువా 52వ వర్ధంతి సందర్భంగా ఉయ్యూరు శాఖా గ్రంథాలయంలో దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత ఐక్యవేదిక వ్యవస్థాపకులు పినమాల నాగకుమార్ మాట్లాడుతూ సమాజంలో సమానత్వం కోసం గుర్రం జాషువా పోరాడారన్నారు. గ్రంథాలయ అధికారి రమణి, నాయకులు ఎంజీ రవికుమార్ కొక్కిలిగడ్డ ప్రదీప్, మట్టా జగన్ మట్టా హనూక్ తిరువీధుల మధు, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించండి : ఎఇ

ప్రజాశక్తి-చల్లపల్లి : జాగ్రత్తలు పాటించండి.. విద్యుత్ ప్రమాదాలు అరికట్టండి అని చల్లపల్లి సబ్ స్టేషన్ ఏపీసిపిడిసిఎల్ ఏఈ అరవింద్ విద్యుత్ వినియోగ దారులకు సూచించారు. సోమవారం సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పలు సూచనలు చేశారు. గత ఐదు ఐదు రోజులుగా ఎడతెరుపు లేకుండా అతి గా కురుస్తున్న వర్షాల, గాలులు, వల్ల రైతులకు సంబంధించిన కరెంట్ మోటార్లు మునిగి వుంటా యని, స్టార్టర్స్, డబ్బాలు తడిసివుంటాయి అని తెలిపారు. సర్వీసెస్ వైర్స్ డామేజెస్ అవుతాయని, స్తంబాల వైర్స్ తెగిపోవచ్చని కావున వాటిని ముట్టుకొనే ప్రయత్నం కాని, దగ్గరకు వెళ్లే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు.

బాలుడికి వైద్య సహాయం


రూ.లక్షచెక్కును ఇస్తున్న సబ్ కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : తలసీమియా వ్యాధితో బాధపడుతున్న 4 ఏళ్ల బాలుడికి వైద్యం నిమిత్తం సిఎం జగన్ ఆదేశాల మేరకు రూ.లక్ష చెక్కును బాధిత కుటుంబీకులకు విజయవాడ సబ్ కలెక్టర్ అదితి సింగ్ అందజేసి కుటుంబానికి ధైర్యం చెప్పారు. వివరాల ప్రకారం... అజిత్ సింగ్ నగర్ లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన బత్తుల దుర్గాభవాని ఆమె భర్త కూలి పనులు చేసుకొంటూ జీవిస్తున్నారు. వారికి ఏడు సంవత్సరాల పాప, 4 సంవత్సరాల బాబు వున్నారు. బాబుకి ఈ తలసీమియా వ్యాధి రావడంతో అత్యవసర వైద్యం నిమిత్తం వన్‌టౌన్‌లోని ఒక ప్రయివేటు ఆస్పత్రిలో 15రోజులకొకసారి ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించాల్సి వస్తోంది. ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉండటం వైద్యం ఖర్చు 30 నుండి 35 లక్షల రూపాయలు అవసరమవడంతో సహాయం కోసం బాబు తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులను, అధికారులను కలిసినా ఫలితం లేకపోయింది. దిక్కుతోచని స్థితిలో సోమవారం రాజధాని ప్రాంత వెంకటాయపాలెం గ్రామంలో నూతన ఇళ్ల శంకుస్థాపనకు విచ్చేసిన సిఎం జగన్‌ను వారు కలిశారు. దీంతో స్పందించిన సిఎం జగన్ బాబు ఆరోగ్యంపై ఆరా తీశారు. పక్కనే ఉన్న కలెక్టర్ డిల్లీరావుకు బాబు వైద్యం ఖర్చుల వివరాలన్నీ సేకరించి పంపించాలని ఆదేశించారు.

విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల రాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి – విజయవాడ : విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, ఎనర్జీ అసిస్టెంట్లు(జెఎల్‌ఎం (గ్రేడ్–2)ల సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎ.పి. విద్యుత్ ట్రేడ్ యూనియన్ల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడలోని యం.బి. విజ్ఞాన కేంద్రంలో జరిగే 'ఉద్యమ సన్నాహక రాష్ట్ర సదస్సు' పోస్టరును సోమవారం ఆవిష్కరించారు. గుణదల 220 కె.వి సబ్ స్టేషన్ ఆవరణలో జరిగిన ఈకార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు విజయరావు, రమణ ప్రసాద్, ఆలీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి

ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు హరిత, సరస్వతి



ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని మాకినేని బసవన్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఎం.బి.విజ్ఞాన కేంద్రం, ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న బ్యూటీషియన్, ట్కెలరింగ్ కోర్సుల్లో శిక్షణ కొనసాగుతోంది. దీనిలో భాగంగా ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ అధ్యక్షులు కె. హరిత చౌదరి, కార్యదర్శి జి సరస్వతి మాట్లాడుతూ మారుతున్న సామాజిక పరిస్థితులలో బ్యూటీషియన్ కోర్సుకు అత్యంత ప్రాధాన్యత పెరిగిందన్నారు. మహిళలు తమ కాళ్లపై నిలబడాలంటే ఆర్థికంగా స్వయం సమద్ధి సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంబి విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు కే స్వరూపరాణి, ఎంబివికె మహిళా విభాగం బాధ్యులు పి.విజయ, బ్యూటీషియన్ టీచర్స్ విశాల, పద్మ, ట్కెలరింగ్ టీచర్ గాయత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలందరికీ గుడ్డ సంచులు అందించారు.

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి



వర్షంలోనూ ధర్నాలో పాల్గొన్న కార్మికులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రైల్వేస్టేషన్లో పారిశుధ్య నిర్వహణ, వాటర్ ఫిల్లింగ్ పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల్లో కొంత మందిని పద్మావతి, రక్షక్ సంస్థల కాంట్రా క్టర్లు అకార ణంగా తొలగించిన కార్మి కులను విధు ల్లోకి తీసుకునేలా సంబం ధిత అధికారులు చర్యలు చేపట్టాలని రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లా యిస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి ఇ.వి. నారా యణ డిమాండ్ చేశారు. కార్మికులను పనిలో నుంచి ఆప టాన్ని వ్యతిరేకిస్తూ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లా యిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మస్టర్ పాయింట్ వద్ద సోమ వారం ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తున్నా గొడుగులు ధరించి కార్మికులు ధర్నా నిర్వహించారు.

రాజధానికి వెళ్లిన బస్సుల పరిశీలన



ప్రజాశక్తి - విజయవాడ : సీఆర్డీఏ పరిధిలోని వెంకటపాలెం, కృష్ణాయపాలెంలో పేద ప్రజలు స్థిర నివాసాలను ఏర్పాటు చేసకోవాలనే ఆలోచనతో లబ్ధిలందరికీ ఇళ్ల పథకం ద్వారా సొంత గృహ నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమనికి బయలు దేరే లబ్ధిదారుల వాహనాలను సోమవారం కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తనిఖీ చేసి, పరిశీలించారు. విజయవాడ నగరంలోని బి.ఆర్.టి.ఎస్ రోడ్, కుమ్మరిపాలెం సెంటర్ షాది ఖానా, భవానీపురం బాబ్బురి గ్రౌండ్, కృష్ణలంక సర్వీసు రోడ్డు లో ఏర్పాటు చేసిన బస్సులను పరిశీలించి లబ్ధిదారులను సుర క్షితంగా తీసుకుని వెళ్లి తీసుకుని రావాలని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, త్రాగునీరు, భోజన వసతులను ఏర్పాటు చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు.

మానసిక సమస్యలకు ఆధునిక చికిత్స 'ఇండ్లాస్ '

ప్రజాశక్తి విజయవాడ అర్బన్ : ప్రస్తుత యాంత్రిక ప్రపంచంలో ప్రతి ఒక్కరూ మానసిక సమస్యలతో సతమత మవుతున్నరని, అటువంటివారికి ఇండ్లాస్ చక్కని చికిత్సా కేంద్రంగా ఉపయోగ పడుతుందని రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ కె.హేమ చంద్రారెడ్డి అన్నారు. సూర్యారావు పేటలోని దేవి ఆయిల్ మిల్ రోడ్ లో ఇండ్లాస్ చైల్డ్ అండ్ గైడెన్స్ క్లినిక్ ను హేమ చంద్రారెడ్డి ప్రారంభించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు విద్యార్థులు చదువుల కారణంగా కొంతమంది, సామాజికంగా అనేక కారణాల తో పిల్లలు కూడా మానసిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అంతకంటే ముఖ్యంగా తల్లి దండ్రులు బిజీ లైఫ్ కారణంగా పిల్లలను పట్టించుకోవడంలేదని అన్నారు. దీనితో పిల్లలు చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా విద్యాసంస్థలలో విద్యార్థులకు చక్కటి ఆరోగ్యం పెంపొందించే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు.మానసిక వైద్యులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి అధ్వర్యంలో పలు సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించాల్సిన కోరినట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ మానసికంగా ఆరోగ్యంగా వున్నపుడే హెల్తీ సొసైటీ సాధ్యమవుతుంది అని అన్నారు. ప్రత్యేక అదితిగా పాల్గొన్న ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె. నివాస్ మాట్లాడుతూ నేటి సమాజంలో మానసిక ఆందోళనలతో సతమత మవుతున్నారని అన్నారు. అయితే వారి సమస్యలకు ఎలా చికిత్స పొందాలో తెలియడం లేదన్నారు.

'స్పందన'కు 79 అర్జీలు



అర్జీలను స్వీకరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి ఆయా పోలీస్టేషన్ల ఎస్‌హెచ్‌ఒలు చర్యలు తీసుకోవాలని ఎడిసిపి క్రైమ్ పి.వెంకటరత్నం ఆదేశించారు. ప్రజాసమస్యల సత్వర పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమం సోమవారం ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో జరిగింది. ఎ.డి.సి.పి క్రైం పి.వెంకటరత్నం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి బాధితుల నుండి వివిధ సమస్యలు, వినతులను స్వీకరించారు. విజ్ఞప్తులకు సంబంధించి నేరుగా బాధితులతో మాట్లాడారు. వికలాంగులు, వద్దుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వార సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఒలకు సత్వరమే చర్యలు తీసుకోవాలని ఎడిసిపి ఆదేశించారు. అందిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబంధించినవి 15 ఫిర్యాదులు, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 20 ఫిర్యాదులు, సివిల్ వివాదాలకు సంబంధించినవి 07 ఫిర్యాదులు, వివిధ మోసాలకు సంబంధించినవి 12 ఫిర్యాదులు, ఇంటి అద్దె విషయం సంబంధించినవి 02 ఫిర్యాదులు, త్వరితగతిన పరిష్కరించాల్సిన కేసులకు సంబంధించినవి 01 ఫిర్యాదులు, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలుకు, సంఘటనలకు సంబంధించినవి 22 ఫిర్యాదులు, మొత్తం 79 ఫిర్యాదులును స్వయంగా స్వీకరించినట్లు ఎడిసిపి తెలిపారు.

నాట్లు వేసి నిరసన


రోడ్లు నిర్మించాలని నాట్లు వేసి నిరసన తెలుపుతున్న మహిళలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మమ్మద్ పేట నుండి గండ్రాయి వెళ్లే రోడ్డును నిర్మించాలని కోరుతూ మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో గండ్రాయి వెళ్లే రోడ్డులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మహిళలు నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ వర్షాకాలం వచ్చిందంటే ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రాణ సంకటంగా మారిందన్నారు. ద్విచక్ర వాహనదారులు, పాదాచారులు ఈ రోడ్డులో వర్షపు నీటితో నిండిన గుంటల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు కోరినప్పటికీ నాయకులకు, అధికారులకు చలనం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా నాయకులు, అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, దంతాల రాజేశ్వరి, నాయకులు దంతాల వెంకటేశ్వర్లు, కోటా కష్ణ, ఎస్ రామ నాథం, మహిళలు సిమ్మసత్తి దుర్గ, నిర్మల, మేడ గురవమ్మ, నాగమ్మ, భూలక్ష్మి, పగిడి రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు సామాగ్రి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి రూ.70 వేలు విలువగల వివిధ సామాగ్రి తన స్నేహితుల ద్వారా సోమవారం వితరణ చేశారు. పాఠశాలలో 1986–87లో 10వ తరగతి చదివి చెన్నైలో కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారిగా పనిచేస్తున్న దేవిశెట్టి వెంకటకష్ణ కిషోర్ తన 50వ జన్మదినం సందర్భంగా పాఠశాలకు బహుమతిగా 9 ఉపాధ్యాయ టేబుల్స్, ఏడు రకాల క్రీడా సామగ్రి అందజేశారు. వీటిని అప్పట్లో కిషోర్ తో కలిసి చదివిన మిత్రులు కొత్తగుండ్ల నాగేంద్రరావు, షేక్ యాకూబ్ ఆలీ,. ఈలప్రోలు కేశవలు పాఠశాల ఇన్ ఛార్జి ప్రధానోపాధ్యాయులు రాజేష్‌కు అందజేశారు.

కళ్లు దానం


ప్రశంసా పత్రం అందుకుంటున్న రమేష్

ప్రజాశక్తి - వత్సవాయి : మరణించిన తర్వాత కూడా మరొకరికి కంటి వెలుగును ప్రసాదిం చారు మండలం లోని మక్కపేట గ్రామానికి చెందిన మల్లెల నాగమణి (50) ఈనెల 12వ తేదీన మక్కపేట గ్రామానికి చెందిన మల్లెల నాగమణి మరణానంతరం ఆమె కోరిక మేరకు భర్త రమేష్ తన భార్య బ్రతికున్నప్పుడే తను చనిపోయిన తర్వాత తన కళ్ళని దానంగా ఇవ్వమని చెప్పడంతో భార్య కోరిక మేరకు తన కళ్ళను ఖమ్మం నేతనిధికి సమర్పించారు... నాగమణి పేరిట ప్రశంసా పత్రాన్ని ఖమ్మం నేత్ర నిధి అధ్యక్షులు ఏ రాఘవరెడ్డి కార్యదర్శి పద్మనాభం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల గాంధీ ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

గుర్రం జాషువా వర్ధంతి

ప్రజాశక్తి - నందిగామ : విశ్వ నరుడు గుర్రం జాషువా 52వ వర్ధంతి ముస్లిం చైతన్య వేదిక ఆధ్వర్యంలో నందిగామ గాంధీ సెంటర్లో సోమవారం నిర్వహించారు. ముస్లిం చైతన్య వేదిక గౌరవాధ్యక్షులు దుబాయ్ కరీముల్లా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నందిగామ పురపాలక సంఘం కౌన్సిలర్ షేక్ యాకూబ్ అలి(కట్టప్ప), లాయర్ లక్ష్మీకాంతం, ముత్తయ్య పాల్గొన్నారు.

26న విద్యుత్ ఉద్యోగుల రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి-మైలవరం : ఈ నెల 26న విజయ వాడలో చేపట్టిన విద్యుత్ ఉద్యోగుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని, ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్ల పోరాట కమిటీ పిలుపు నిచ్చింది. మండలంలోని గణపవరం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.సుధాకర్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జె.అనిల్‌కుమార్ మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా పవర్ జెఎసి యాజమా న్యంతో 23 సార్లు జాయింట్ గానూ కొన్నిసార్లు విడివిడిగానూ సమావేశాలు జరిపినా ఫలితం లేదని ఉద్యోగులు కాంట్రాక్టు కార్మికులు జెఎల్‌ఎం గ్రేడ్–2ల సమస్యలు పరిష్కారంలో పవర్ జెఎసి విఫలమైందని అన్నారు. ఈ సద స్సులో భవిష్యత్తు కార్యా చరణను రూపొం దించుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.

ఆటోడ్రైవర్లకు అవగాహన

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు కచ్చితంగా లైసెన్సుతో పాటు అన్ని పత్రాలు కలిగి ఉండాలని, ముందు సీటులో మహిళలను కూర్చోబెట్టకూడదని, విధిగా యూనిఫాం ధరించాలని, పాసింజర్స్‌ని పరిమితికి మించి ఎక్కించుకోరాదని, మద్యం సేవించి వాహ నాలు నడపకూడదని , అతివేగంగా ఆటోలు నడుపుట ప్రమాదకరమని పలు సూచనలు చేశారు. ఈ జాగ్రత్తలు పాటిం చాలని లేని ఎడల ఆటో డ్రైవర్లపై కేసులు నమోదవు తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, పాల్గొన్నారు.

కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకునూతన చైర్మన్

తాతినేని పద్మావతికి సత్కారం

ప్రజాశక్తి - తిరువూరు : కష్ణాజిల్లా సహకారకేంద్ర బ్యాంకు నూతన చైర్మెన్‌గా నియమితులైన తాతినేని పద్మావతిని ఆంధ్రప్రదేశ్ సొసైటీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కష్ణా జిల్లా నాయకులు విజయవాడలో సోమవారం కలిసి ఘనంగా సత్కరించారు. సొసైటీలలో పనిచేసే ఉద్యోగుల, సిబ్బంది సమస్యలను చైర్మన్ దష్టికి తీసుకెళ్లామని, పరిష్కారం చేసేందుకు కషి చేస్తానని చెప్పినట్లు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లినేని రఘురామ్, అధ్యక్షులు కొండాలశర్మ, నాయకులు వి.రాజేశ్వ రరావు, జి.కష్ణవేణి, జె.రామాంజ నేయులు, పి.నాగమల్లేశ్వరావు పాల్గొన్నారు.

అక్రమాలకు అడ్డాగా...

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జగ్గయ్యపేటలో గడిచిన నాలుగు సంవత్సరాల నుంచి గంజాయి వంటి అక్రమాలకు అడ్డగా మారిందని మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ ఆరోపిం చారు. సోమవారం పట్టణంలోని రాజగోపాల్ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడు తూ గడిచిన నాలుగు సంవత్సరాలలో వైకాపా ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో గంజాయి వ్యాపారం విచ్చలవిడిగా సాగుతుందని ఆరోపిం చారు. అక్రమాలను అడ్డుకట్ట వేయకుండా స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప్రతిపక్ష నాయకులపై ఆరోపణలు చేయటం సిగ్గుచేటని అన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 5
మంగళవారం 25 జులై 2023

ప్రభుత్వ కళాశాలల్లో సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ



ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రభుత్వ కళాశాలలోపూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం కలక్టరేట్ ధర్నా చౌక్ లో ఎనిమిది గంటల నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.సమరం మాట్లాడుతూవిద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా జూనియర్ కళాశాలలకు పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఓ పక్క ప్రపంచం గర్వించదగ్గ చదువులను అందిస్తున్నామని చెప్తూనే మరోపక్క పాఠ్యపుస్తకాలు ఇవ్వకపోవడం చూస్తుంటే ఆర్భాటపు ప్రచారమే తప్ప ఆచరణలో కనిపించడం లేదన్నారు. పుస్తకాలు ఇవ్వని కారణంగానే ప్రభుత్వ జూనియర్ కాలేజీ పరీక్ష ఫలితాలపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. పేద విద్యార్థుల చదువుకు ఆసరాగా ఉన్న మధ్యాహ్న భోజన పథకం ఈ ప్రభుత్వం నిలిపివేసిందని ,నాడు నేడు కింద చేస్తున్న అభివధి పనులు జరుగుతుండటం వలన విద్యార్థులు ఆరు బయట చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ఇంటర్మీడియట్ విద్యార్థులకు తక్షణమే పాఠ్యపుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు. మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి. పవన్ ప్రారంభించిన ఈ శిబిరంలో జిల్లా సహాయ కార్యదర్శి చిల్లర రాజేష్, జిల్లా ఉపాధ్యక్షుడు వి కీర్తి రాజ్ జిల్లా కమిటీ సభ్యులు దత్తు, సమీర్ ,లోక్నాథ్, సుబ్బారావు సంజు అవినాష్ ,మోహన్ నాయక్, ప్రేమ్ కుమార్, ఆదర్శ పాల్గొన్నారు.



పాసులు అందజేస్తున్న వెంకయ్య,

విద్యార్థులకు బస్‌పాసులు అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద కుటుంబాలకు చెందిన బాలబాలికలను ఆదుకోవడం మానవ ధర్మమని వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య అన్నారు. సోమవారం మండలంలోని దావాజిగూడెం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ఎంపీపీ అనగాని రవి, వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య సంయుక్త ఆర్థిక సౌజన్యంతో బస్ పాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద పిల్లల విద్యభ్యున్నతికి సీఎం వైఎస్. జగన్మోహన్రెడ్డి విశేష కషి చేస్తున్నట్లు తెలిపారు. ఆయన స్ఫూర్తితో తమవంతుగా మండలంలోని వెయ్యి మంది విద్యార్థులకు బస్ పాస్ ఇచ్చామన్నారు. వైఎస్సార్సీపీ నేత కందిమాళ్ళ శ్రీనివాసరావు, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ మధు, బస్పాస్ ఇన్చార్జ్ హనుమంతరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బస్ పాస్ లు పంపిణీకి ముందుకువచ్చిన దాతలకు ఆర్టీసీ డీఎం పి. శివాజీ ధన్యవాదాలు తెలియజేశారు.



గంజి కాలువలో గుర్రపు డెక్క

డ్రైనేజీల్లో గుర్రపు డెక్క తూటికాడతో కదలని నీరు

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలంలోని పలు డ్రైన్లు మురుగునీరు కిందకి కదలకుండా గుర్రపు డెక్క, తూటుకాడ పెరిగిపోయి ఉండటంతో వ్యవసాయ పనులు ప్రారంభించాలనుకునే రైతులు ఆందోళనలో ఉన్నారు. మండల పరిధిలో ఇటీవల వర్షాలు అధికంగా కురుస్తూ ఉండటంతో మురుగు నీరు ఎక్కడదక్కడే కదలకుండా అలాగే ఉండిపోతున్నాయి. ప్రభుత్వ అధికారులు చేపట్టాల్సిన చర్యలు త్వరగా తీసుకోక పోవటంతో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావటంతో రైతులు నానా కష్టాలు పడే పరిస్థితి నెలకొంది. డ్రైనేజీ శాఖ అధికారులు డ్రైన్లలో ఉన్న తూటుకాడ, గుర్రపు డెక్క తొలగించటానికి చర్యలు చేపట్టకపోవటంతో మురుగునీరు ముందుకు కదలకపోవటంతో రైతన్నలు గగ్గోలు పెడుతున్నారు. నాట్లు వేస్తే డ్రైన్లు ఎగతట్టి నీరు పొలాల్లోకి చేరుతుందేమోనని రైతన్నలు భయ పడుతున్నారు. మండల పరిధిలోని చిల్లలవాగు, గుండేరు డ్రైన్, అయినంపూడి డ్రైన్, గంజి కాలువ వద్ద తూడు, గుర్రపు డెక్క పూర్తిస్థాయిలో నిండుకుని ఉంది. వర్షాలు ప్రారంభం కాకముదే ఈ తూటుకాడ, గుర్రపు డెక్క తొలగించాల్సిన డ్రైనేజీ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇబ్బందులు పడు తున్నాం అని రైతులు వాపోతున్నారు. యండకుదురు గ్రామంలో ఐనంపూడి డ్రైన్ వద్ద భారీగా తూటుకాడ చేరి మురగునీరు బయటకు వెళ్లే పరిస్థితి లేకపోవ టంతో గ్రామస్థులు స్వచ్ఛందంగా తూడుకాడ తొలగింపు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైన్లలో తూటుకాడ, గుర్రపు డెక్క తొలగింపుకు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

వచ్చే ఎన్నికల్లో గన్నవరం నుంచే పోటీ : యార్లగడ్డ



ప్రజాశక్తి-గన్నవరం : 2024లో జరిగే అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గం నుంచి తాను పోటీ చేస్తానని ప్రముఖ పారిశ్రామికవేత్త, వైసిపి నుంచి పోటీ చేసి ఓడిన యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. చాలా రోజుల తర్వాత సోమవారం గన్నవరం నియోజక`వర్గంలో యార్లగడ్డ తళుక్కున మెరిశారు. కోర్టులో హాజరయ్యేందుకు నూజివీడు వెళ్లిన ఆయన తిరుగు ప్రయాణంలో హనుమాన్ జంక్షన్ లోని దుట్టా రామచంద్రరావు ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. తాను రెండేళ్లుగా అజ్ఞాతంలో ఉన్నానని, రాజకీయాల్లో ఏర్పడిన పరిస్థితులే దానికి కారణం అని చెప్పారు. ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత అమెరికా కు మకాం మార్చేస్తానని కొంతమంది ప్రచారం చేశారని, అయితే తాను వెళ్లి పోలేదనీ అక్కడ వ్యాపారాలు ఉండటంతో కొద్ది రోజులు ఉండి వచ్చేసానని తెలిపారు. విజయవాడలో ఉన్నప్పుడు గన్నవరం నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు తనను కలుస్తున్నారని వారితో నిత్యం మాట్లాడుతున్నానని చెప్పారు. గత ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు తనకోసం పనిచేసిన వైసీపీ పార్టీ కార్యకర్తలకు ఓడిపోయిన తర్వాత ఏమి చేయలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. తాను గన్నవరం రాజకీయాల్లోనే ఉంటానని ఇక్కడ నుంచి పోటీ చేస్తానని స్పష్టం చేశారు. అయితే టిడిపి నుంచి పోటీ చేస్తారా? వైసిపి నుంచి పోటీ చేస్తారా? అని విలేకరులు అడగ్గా.. అది కాలం నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. టిడిపి నుంచి పోటీ చేస్తారని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుందని, అది నిజమేనా అని ప్రశ్నించగా ఆ పోస్టులు పెట్టిన వారిని అడగాలి తప్ప తనను అడిగితే ఉపయోగం లేదన్నారు. తాను ప్రస్తుతం వైసీపీ నాయకుడుగా ఉన్నానని, భవిష్యత్తు ఏమిటో మీరే చూస్తారని అన్నారు. నేను ఏదైనా మాట్లాడితే అది కాంట్రావెర్స్ అవుతుందని, మీడియాలో పనికట్టుకుని ఐటెంలు పెట్టేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం తన మాటలను మీడియా ఐటమ్ సాంగ్ లా పరిగణిస్తుందని యార్లగడ్డ నవ్వారు. తన రాజకీయ ప్రస్థానం ఎక్కడ మొదలైందో అక్కడే మళ్లీ కొనసాగుతుందని , విశ్రాంతి లేదని పేర్కొన్నారు. తన స్థానం ప్రజల్లో సుస్థిరంగా ఉందని నమ్ముతున్నట్లు ఆయన తెలిపారు. ఇదిలా ఉంటే యార్లగడ్డ ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారనేది స్పష్టం చేయకుండా కాలం మీద నెట్టివేయడం గమనార్హం.

శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని వినతి



ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండలం పైడికొండలపాలెం దళితులకు శ్మశాన వాటిక లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, శ్మశానవాటిక కేటాయించాలని కోరుతూ సామాజిక కార్యకర్త జంపాల శ్రీనివాస్ గౌడ్ సోమవారం స్పందన కార్యక్రమంలో కృష్ణాజిల్లా కలెక్టర్ రాజబాబుకు వినతిపత్రం సోమవారం అందించారు. శ్మశానవాటిక లేకపోవడం వల్ల వారు రోడ్డు పక్కనే సమాధులు ఏర్పాటు చేసుకోవడం అనాగరికత చర్య అని, వారికి వెంటనే ప్రభుత్వం స్థలాన్ని కేటాయించాలని కోరారు. అలాగే లోకాయుక్తాలో కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ప్రశాంతంగా సర్టిఫికేట్ కోర్సు పరీక్షలు

ప్రజాశక్తి - మొవ్వ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి కళాపీఠంలో కూచిపూడి నత్యం సర్టిఫికెట్ కోర్స్ రాత పరీక్ష సోమవారం ప్రారంభమయ్యాయి. పరీక్షకు 27 మందికిగానూ 23మంది హాజరయ్యారు. ఈ పరీక్షకు తెలుగు విశ్వవిద్యాలయం ప్రధాన శాఖ నుండి ప్రొఫెసర్ నూనె వెంకటయ్య అబ్జర్వర్గా, డాక్టర్ వై శ్రీనివాస్ పరిశీలకుడుగా వ్యవహరించారు. ముఖ్య పర్యవేక్షకులుగా కూచిపూడి కళా పీఠం ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి వ్యవహరించారు. మంగళవారం, బుధవారం డిప్లమో థియరీ పరీక్షలు జరుగుతాయని ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగశాస్త్రి వివరించారు.

అందరికీ ఉచితంగా వైద్య సేవలు

ప్రజాశక్తి-పమిడిముక్కల : ఆధునిక వైద్య సేవలు గ్రామంలోనే అందించే కార్యక్రమమే 'ఫామిలీ డాక్టర్ ప్రోగ్రాం' అని వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అఖిల అన్నారు. పమిడిముక్కల మండలంలోని అలినాకిపాలెంలో సోమవారం ప్యామిలీ డాక్టర్ కార్యక్ర మంలో భాగంగా ఆమె రోగులను పరిక్షించి మందులు పంపిణీ చేశారు. మండలంలోని లంకపల్లి, ఐనపూరు, అమీనాపురం, పమిడిముక్కల, వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిరంతరం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. నిరంతరం 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటున్నాయని వివ రించారు. ప్రతి ఒక్కరూ సీజనల్ పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు.

29న జిల్లా స్థాయి యోగా పోటీలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అనుబంధ సంస్థ అయిన యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీన అనగా దేవి దత్త దిగంబర క్షేత్రం గండిగుంట ఉయ్యూరులో జిల్లా స్థాయి యోగ పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దుట్టా ఉమామహేశ్వరరావు తెలిపారు. సోమవారం ఆయన ఎస్విఎల్ కళాశాల వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. శనివారం ఉదయం ఏడు గంటల నుండి పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ పోటీలలో 9 సంవత్సరాల నుండి 14 సంవత్సరముల వరకు సబ్ జూనియర్ కేటగిరి గాను 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వరకు జూనియర్ కేటగిరి గాను 18 సంవత్సరాల నుండి 28 సంవత్సరాల వరకు సీనియర్ కేటగిరీగా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు 9959 473389 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించవలసిందిగా ఉమామహేశ్వరరావు తెలిపారు

రైతాంగ సమస్యలపై పోరాటంలో భాగస్వాములు కావాలి

- రైతు సంఘం రాష్ట్ర నేత వై. కేశవరావు, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు పిలుపు



ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి : కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆలిండియా సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర ట్రేడ్ యూనియన్ సంయుక్తంగా ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలో నిర్వహిస్తున్న దశలవారీ ఉద్యమంలో రైతులు, కౌలు రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు భాగస్వాములు కావాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావు, ఏపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు కోరారు. రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో మచిలీపట్నం జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో సోమవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.శివనాగేంద్రం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేశవరావు మాట్లాడుతూ ఢిల్లీలో జరిగిన రైతాంగ ఉద్యమం సందర్భంగా కేంద్రం ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు అమలు చేయలేదని విమర్శించారు. దీంతో అలిండియా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యాన దశలవారీగా ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. హరిబాబు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పిస్తామని, స్వామినాధన్ కమిషన్ సిఫార్సులు అమలు చేస్తామని హామీలు ఇచ్చిన బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చాక తుంగలో తొక్కిందన్నారు. విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేస్తున్నా..రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు నోరు మెదపడం లేదన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న తీవ్రమైన హింసపైనా నోరెత్తలేని దుస్థితిలో ఉన్నాయన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో డ్రైన్లు, కాల్వలకు మరమ్మతులు నిర్వహించకపోవడంతో వర్షాలకు పంట పొలాలు ముంపుకు గురవుతున్నాయని, వెంటనే కాల్వలకు, డ్రయిన్లకు మరమ్మతులు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం ప్రకాశరావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అన్ని రకాల వస్తువులపై జిఎస్‌టి విధించిన కారణంగా నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నం టాయన్నారు. ఈ సదస్సులో ఏపి కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యద్దనపూడి మధు, సిఐటియు జిల్లా కోశాధికారి బి.సుబ్రహ్మణ్యం, సిఐటియు బందరు మండల కార్యదర్శి జయరావు, ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి ఎన్.ఎస్. నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఈనెల 30న విజయవాడలో జరిగే కర్షక, కార్మిక రాష్ట్ర సదస్సు పోస్టర్‌ను నేతలు ఆవిష్కరించారు.

ముంపులో పొలాలు

మరో రెండు రోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తుండంతో ఈ నష్టం మరింత పెరుగే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.భారీ వర్షాలకు గుడ్లవల్లేరు మండలంలో 1500 ఎకరాలు నీట మునిగి రైతులు నష్టపోయారు. వడ్లమన్నాడు డ్రైన్ పరిధిలోని వడ్లమన్నాడులో 800 ఎకరాలు, ఉలవలపూడిలో 100 ఎకరాలు, వేమవరంలో 250 ఎకరాలు, గాదెపూడిలో 100 ఎకరాలు నీట మునిగాయని జిల్లా వ్యవసాయ మండలి సభ్యులు పెన్నేరు ప్రభాకరరావు తెలిపారు. ఇంకా పలు గ్రామాల్లో వెదజల్లిన వరి పంట, నాటిన వరి పంట నీట మునిగాయి. సోమవారం డ్రైనేజీ ఇఇ, మండల వ్యవసాయ శాఖ అధికారి సునీల్ నీట మునిగిన పంట పొలాలను, వడ్లమన్నాడు డ్రైన్‌ను పరిశీలించారు. ఎగువ కంకిపాడు మండల పరిధి నుండి వచ్చిన వర్షపునీరు వెళ్లే పోయేమార్గం లేక ఉయ్యూరు మండలం వీరవల్లి, గండిగుంట, కడవకొల్లు గ్రామాల పరిధిలో పలుచోట్ల వరినాట్లు మునిగి పోయాయి. చంద్రయ్య కోడులో కలిసే మురుగు కాల్వల నిర్వహణ సరిగాలేకపోవడంతో పొలాలు నీట మునిగి పోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. కంచికచర్ల మండలంలో సోమవారం సాయంత్రం 5 గంటల వరకు 10.2 మిమీ, వీరులపాడు మండలంలో 15.20 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఆయా మండలాల్లో రోడ్లు జలమయమయ్యాయి. జనం బయటకు రావటానికి ఇబ్బందులు పడ్డారు.

1567.4 మిమీ వర్షపాతం నమోదు

ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం ఉదయం 8.30 గంటల వరకు జిల్లాలో 1567.4 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. సగటున 62.7 మిల్లీమీటర్లుగా నమోదైంది. పెదపారుపూడి మండలంలో అత్యధికంగా 101.4 మిమీ, అత్యల్పంగా బాపులపాడులో 12.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. గుడివాడలో 93.2, ఉయ్యూరులో 81.8, గుడ్లవల్లేరులో 80.6, కృత్తివెన్నులో 80, పమిడిముక్కలలో 79.4, పెడన 79.0, బంటుమిల్లిలో 76.4, మొవ్వలో 75, నాగాయలంకలో 72.2, పామర్రులో 69.4, తోట్లవల్లూరులో 65.2, ఘంటసాలలో 59.6, మచిలీపట్నంలో 56.2, అవనిగడ్డ లో 55.6, కంకిపాడులో 55, చల్లపల్లిలో 51.6, కంకిపాడులో 55, చల్లపల్లిలో 51.6, కోడూరులో 44.4, గన్నవరంలో 41.6, మోపిదేవిలో 41.2, పెనమలూరులో 40.6, నందివాడలో 39.8, ఉంగుటూరులో 38.6 మీల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

రైతులను ఆదుకోవాలి : ఏపి కౌలు రైతు సంఘం

విత్తనాలు అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ భూములు ముంపుబారిన పడకుండా రక్షించేందుకు కాల్వలు, డ్రయిన్లకు మరమ్మతులు నిర్వహించాలని, వాటిలో పేరుకుపోయిన తూడు, గుర్రపుడెక్క తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
I.A.NO. 161 / 2019 O.S. 2 / 2002

Between:
N.Bangaramma . . . . Plaintiff
And:
B.Guramma & Others . . . Defendants

NOTICE

R-8: BAMMIDI SARITHA @ SANTHI
W/o. P.Siva Prasad, D.No. 5-7/5-8/1, K.L.Rao Nagar, 5th Lane, China Church Backside, Vijayawada-1

పై నెంబరు దావాను partition నిమిత్తం దాఖలు చేసి అందలి IA 161/19ను To Allot 12 ½ Cents to Plaintiff నిమిత్తం సదరు I.A.ను దాఖలు చెయ్యగా సదరు I.A. నందు రెస్పాండెంట్లు అయిన R6 & R8 లకు ఎన్నిసార్లు కోర్టు ద్వారా నోటీసులు జారీ చేసిననూ మీకు చేరని కారణంగా యీ పేపరు ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం **తే: 11-09-2023దీ**కి వాయిదా అయివున్నది. కావున **తే: 11-09-2023దీన ఉ॥ 10-30 ని॥లకు** పై కోర్టులో స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెల్పగలరు. లేనిచో సదరు I.A. మీ పరోక్షమందు తీర్మానించడమగును.

(By Court Order)
L.SATYANARAYANA
Advocate,
Ramachandra Residence
D.No. 10-4-20, Ramnagar,
Visakhapatnam.
Cell:9440584322
BHEEMUNIPATNAM
DT. 24-7-2023

కోర్టు ప్రకటన

In the court of the junior civil judge at Vuyyuru
O.S No: 147/2020

Between:-
Indian Bank, Vuyyuru Branch, Krishna district, Rep by its Branch Manager ....Plaintiff
And
1.Merapala Monika
2.Merapala Parvathi,
3. Gunja Venkatesh babu
...Dependants

To,
Merapala Monika, D/o AppaRao, D.No:2-98-1, Sundram Pet, 2nd ward Vuyyuru, Krishna Dist.
............Ist Defendant

పై నెంబరు దావా లో వాద్, ప్రతివాదుల నుండి బాకీని రాబట్టు కొను నిమిత్తం పై దావాను దాఖలు చేసినారు. దానిలో మొదటి ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారి ఎదుట ది.21-09-2023 ఉదయం గం॥ 10.30 ని॥లకు వాయిదా అయి ఉన్నది. కావున సదరు తేదిన మీరు ప్రత్యక్షంగా గాని, లాయరు గారి ద్వారా హాజరై మీ ఆక్షేపణల తెలుపు కోనవలెను. లేని యడల పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 21-09-2023
ఇట్లు:- హురున్నిసా బేగం
న్యాయవాది, విజయవాడ-1, ఫోన్:9848471048

మహారాజశ్రీ కృష్ణాజిల్లా 6వ అదనపు జిల్లాజడ్జి మచిలీపట్నం వారి కోర్టులో
ఎ.ఎస్.నెం. 9/2023

బిట్వీన్ :
వేమూరి శివరామకోటేశ్వరరావు
... అప్పెలెంట్ / ప్లెయింటిఫ్
అండ్
వేమూరి రేణుకాదేవి అండ్ అదర్స్ ... రెస్పాండెంట్స్
టు, **3వ, 4వ రెస్పాండెంట్స్ :**
R3) గనిపిశెట్టి సుబ్బారావు S/o. నరసింహారావు, పెదమస్జిద్ దగ్గర, గూడూరు, గూడూరు మండలం, కృష్ణాజిల్లా.
R4) గనిపిశెట్టి మణికంఠ W/o. సుబ్బారావు, పెదమస్జిద్ దగ్గర, గూడూరు, గూడూరు మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు అప్పీలులో 3వ మరియు 4వ రెస్పాండెంట్లు అయిన మీకు నోటీసు నిమిత్తం ది. 18-8-2023నకు వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరుపబడును అని యిందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 18-8-2023
మచిలీపట్నం
ది.23-7-2023 **సోడిశెట్టి బాలాజీరావు**
అప్పెలెంటు/ ప్లెయింటిఫ్ తరపున న్యాయవాది.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా 6వ అదనపు జిల్లాజడ్జి మచిలీపట్నం వారి కోర్టులో
ఎ.ఎస్.నెం. 25/2019

బిట్వీన్ :
ఛత్రాతి గిరిజ ... అప్పెలెంట్
అండ్
మాచిరాజు రాధాకృష్ణ అండ్ అదర్స్ ... రెస్పాండెంట్లు
టు, **3వ రెస్పాండెంటు :**
అమ్మిరాజు లక్ష్మీమాధవి W/o. నగేష్, D/o (లేటు) పద్మనాభరావు, క్వార్టర్ నెం.BF82, I.M. కాలనీ, పాల్వంచ, ఖమ్మంజిల్లా.

పై నెంబరు అప్పీలులో 3వ రెస్పాండెంటు అయిన మీకు నోటీసు నిమిత్తం ది. 03-08-2023నకు వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరుపబడును అని యిందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 03-08-2023
మచిలీపట్నం
ది.23-7-2023 **శిర్విశెట్టి నగధర్‌నాథ్,**
అప్పెలెంటు తరపున న్యాయవాది.

దస్తావేజు పోయినది

ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు మండలం, ముష్టి కుంట్ల గ్రామానికి చెందిన వాడపల్లి భూపతి రావు సన్నాఫ్ నరసయ్య అను నాకు తిరువూరు మండలం, వావిలాల రెవిన్యూ గ్రామంలో ఆర్ఎస్ నెంబర్ 495/4లో య 1.15 సెంట్ల వ్యవసాయ భూమి ఉన్నది. సదరు భూమికి తిరువూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 348/1983 నెంబర్‌తో నా పేరుతో రిజిష్టర్ కాబడిన దస్తావేజు పొందివున్నాను. సదరు ఒరిజినల్ దస్తావేజును బైక్ కవర్‌లో పెట్టుకుని 15-07-2023వ తేదీన ఫోటోస్టాట్ తీయించుకునేందుకు తిరువూరు మెయిన్ రోడ్డులో వెళుతుండగా దస్తావేజు ఎచ్చటనో జారి పోయింది. నేను ఎంత వెతికిననూ దొర కలేదు. ఎవరికైనా సదరు ఒరిజనల్ దస్తావేజు దొరికిన యెడల ఈక్రింది ఫోన్ నెంబర్ కు తెలియజేయగలరు.

ఇట్లు
వాడపల్లి భూపతిరావు
సెల్. నెం.9121224516

PUBLIC NOTICE

The notice is given on behalf of my client Nallagulla Anand Veera Kumar S/o Nallagulla Krishna Murthy, R/o Indira Colony, near Govt. Hospital, Dowlaiswaram, that the property as more particular discribed in the schedule here under. The property was situated at in Movva mandal, Mantripalem Village, Krishna District. Which is held by my above client and they have decided to sell the said scheduled property.

Therefore any persons having any claim in respect of the above referred property or part there of by way of sale, exchange, mortgage, charge, gift, maintenance, inheritance, possession, lease ternancy. Sub tenancy, lier, License, Hypothecation, transfer of title or beneficial interest under any trust right of prescription or preemptioner under any agreement or other disposition or under any decree, order or awardor other wise claiming, howsoever, are hereby requested to mark. The same known in writing together with supporting documents to the under signed at their residence Indira Colony Road, near Govt. Hospital, Dowlaiswaram, East Godavari District.

SCHEDULE

Agriculture land situated in Krishna District, Movva mandal, Mantripalem Village, Nidamolu Grama Revenue, bearing Patta No. 115, 116. baring onthe document 222/1990. in survey No. 319/5 an extent of 0.60 cents are bounded by here as follows.
East : Jampani Musalayya Land
South : Panta Bhodhi
West : Veeranki Subba Rao Land
North : Veeranki Rama Rao Land
Place : Vijayawada
Dt. 24-7-2023

V.Sai Kiran, Advocate,
D.No. 6-32, Pulla.
Ph : 98493 12389.

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 231 of 2021

M/s. Sri Sai Anjana Chit Funds India. Pvt., Ltd., Kavali Branch, Rep.by its Legal Officer, **Shaik Magbul Basha,** Being authorized person ... Disputant.

Versus

1. **Bhaskara Rajendra** and 4 Others ... Opponents.

Notice

To,
Opp-2. **Kala Bala Raju,** S/o **Venkata Ramana,** Occ: SEL GR Opperator, R/o D.No. 10/3, B.C. Colony, Kondapalli, Krishna District.
Opp-3. **Barla Gopal,** S/o **Satya Narayana,** Occ: Live Stock Asst, Veternary Dispensary, Muppala, R/o D.No: 16b-41-84, Thamma vari Palem, Chanadrala Padu Mandal, Eluru.
Opp-4.**Neelam Naga Raju,** S/o **Balakotaiah,** Occ: SGT, R/o Valetivaripalem Village and Post, Prakasam District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే01-08-2023**దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కె. నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్,
నెల్లూరు, సెల్: **96406 49847**

సవరణ

ఈనెల 22వ తేదీన అవనిగడ్డ ఎంఎల్ఎ శ్రీ సింహాద్రి రమేష్‌బాబు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కడవకొల్లు నరసింహారావు నరసింహారావు గారు ఇచ్చిన ప్రకటనలో నరసింహారావుగారి హోదా దివిమార్కెట్ కమిటీ ఛైర్మన్, వైఎస్ఆర్‌సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అని తప్పుగా వచ్చినది. శ్రీ కడవకొల్లు నరసింహారావు గారి హోదాను **కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరుజిల్లాల రైతువిభాగం జోనల్ ఇన్‌ఛార్జి మరియు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం సమన్వయకర్త**గా వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు ఆయన అభిమానులు గమనించగలరు.

మహారాజశ్రీ రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి :: విజయవాడ
I.P. No.106/2022

బిట్వీన్:
నిమ్మగడ్డ సత్యనారాయణ .... పిటీషనర్
మరియు
అన్నే విజయ కుమార్ మరియు 15 ఇతరులు
... రెస్పాండెంట్స్

పై నెంబరు I.P.లో 6వ రెస్పాండెంట్ అయిన రండి. సత్యనారాయణ, S/o సత్యనారాయణ, కోలవెన్ను గ్రామము, కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా. మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.24-08-2023వ తేదీన వాయిదా వేసినారు. కావున మీరు కానీ, మీ తరపున అడ్వకేటు గానీ ది.24-08-2023 ఉదయం గం.10-30 ని.లకు హాజరు అయి సమాధానం చెప్పవలసి ఉంది లేని పక్షంలో సదరు I.P.ని మీ పరోక్షమున కోర్టు వారు తీర్మానించెదరు.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ///

బండ్ల సాంబశివరావు, డి. నాగలక్ష్మి, న్యాయవాదులు,
27-20-33, మ్యూజియం రోడ్డు, విజయవాడ

మహారాజశ్రీ కృష్ణాజిల్లా 6వ అదనపు జిల్లాజడ్జి మచిలీపట్నం వారి కోర్టులో
ఎ.ఎస్.నెం. 26/2019

బిట్వీన్ :
ఛత్రాతి గిరిజ ... అప్పెలెంట్
అండ్
మాచిరాజు రాధాకృష్ణ అండ్ అదర్స్ ... రెస్పాండెంట్లు
టు, **7వ రెస్పాండెంట్ :**
అమ్మిరాజు లక్ష్మీమాధవి W/o. నగేష్, D/o. (లేటు) పద్మనాభరావు, క్వార్టర్ నెం.BF82, I.M. కాలనీ, పాల్వంచ, ఖమ్మంజిల్లా.

పై నెంబరు అప్పీలులో 7వ రెస్పాండెంటు అయిన మీకు నోటీసు నిమిత్తం ది. 03-08-2023నకు వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరుపబడును అని యిందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 03-08-2023
మచిలీపట్నం
ది.23-7-2023 **శిర్విశెట్టి నగధర్‌నాథ్,**
అప్పెలెంటు తరపున న్యాయవాది.

మహారాజశ్రీ విజయవాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
I.P. No. 83/2022

Between :
Kanneganti Venkata Ramana... Petitioner
And
Mahabu Subhani Shaik and others .... Respondents

Respondent-1 : Mahabu Subhani Shaik, S/o Khajavali, D.No.20-57, West Ibrahimpatnam, Kondapalli Municipality, NTR District - 521456.
Respondent-2 : Vadlamudi Vasu, S/o Narasimha Rao, D.No.20-17, NH-65, West Ibrahimpatnam, Kondapalli Municipality, NTR District - 521456.
Respondent-17 : Pulugujju Annapurna, W/o Rambabu, Maruthi School, Nagayalanka Village, and Mandal, Krishna District - 521120.

పై నెంబరు దావా నందు మీరు ఆర్1, ఆర్2, ఆర్17 ప్రతివాదులుగా ఉండి ఎన్నిసార్లు సమన్లు పంపిన తీసుకోని కారణంగా విజయవాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారు ఈ పేపరు పబ్లికేషన్‌కు ఆర్డరు ఇచ్చియున్నారు. ది.1-8-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించెదరని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(బై ఆర్డర్ ఆఫ్ కోర్ట్)
వాయిదా : ది.1-8-2023

V.Naga Pavan Kumar,
Advocate,
D.No.11-77, Ring Centre, Old Bazar,
VTPS Post, Ibrahimpatnam, Vijayawada
NTR district. Ph : 9393363999

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 230 of 2021

M/s. Sri Sai Anjana Chit Funds India. Pvt., Ltd., Kavali Branch, Rep.by its Legal Officer, **Shaik Magbul Basha,** Being authorized person ... Disputant.

Versus

1. **Chintapalli Samba Siva Rao** and 4 Others ... Opponents.

Notice

To,
Opp-1. **Chintapalli Samba Siva Rao,** S/o **Venkateswara Rao,** Occ: Wagon Work Shop, R/o Railway Quarters No: 139/G, W.W.S. Colony, Gunjupalli, Ibrahimpatnam Mandal, Krishna District.
Opp-2. **Koyyagula Manohar Babu,** S/o **Luther Martin,** Occ: Wagon Work Shop, R/o D.No.76-45-203/F5, Near Mini Lorry Transport, Bhavani Puram, Vijayawada.
Opp-4. **Odugu Maharudhrudu,** S/o **Nagendrudu,** Occ: OB Engine Driver, R/o C4FF3, Radha Nagar, Payaka Puram, Vijayawada.
Opp-5. **Chintapalli Naga Malleswari,** W/o **Samba Siva Rao,** Occ: House Wife R/o Railway Quarters No. 73C, Wagon Workshop Colony, Guntupalli, Vijayawada, Krishna District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే01-08-2023**దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కె. నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్,
నెల్లూరు, సెల్: **96406 49847**

మహారాజశ్రీ విజయవాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు నందు
E.P. No. 142/2021
in
O.S. No. 1025/2019

Between :
Karanam Chiranjeevulu ... Decree Holder
And
Marella Udaya Lakshmi...Judgment Debtor

జడ్జిమెంట్ డెటార్ : మారెళ్ళ ఉదయలక్ష్మి, భర్త : వెంకటేశ్వరరావు, డోర్ నెం. 4-73/1, గంగమ్మగుడి దగ్గర, ఇబ్రహీంపట్నం గ్రామం, మరియు మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు దావాలోని జడ్జిమెంట్ డెటార్ యొక్క హాజరు నిమిత్తం వాయిదా ది.21-8-2023వ తేదీన ఉన్నది. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.లకు మీరు కానీ లేదా మీ న్యాయవాది ద్వారా కానీ పై కోర్టునందు హాజరు కాగలరు. లేనిచో పరోక్షంగా తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు మేరకు)
వాయిదాతేది: 21-8-2023
విజయవాడ
ది.17-7-2023 **ఇట్లు**
చందు నాగరాజు,
పిటీషనర్ తరపు న్యాయవాది.

ప్రకటన

IN THE COURT OF II ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
I.P. No. 54/2021

Between :
Golla Srinivasa Rao .... Petitioner
And
Nimmala Kumar & 3 others... Respondents

Respondent No.1 : Nimmala Kumar S/o Lingaiah, R/o Plot No. 76-77, 1st Cross, 2nd Road, Auto Nagar, Vijayawada.
Respondent No.-2 : Maddipatla Aadi narayana, S/o Siddaiah, R/o D.No. 77-145-8/20, Prakash Nagar, sundaraiah Nagar, Vijayawada-7.
Respondent No.4 : Kakarla Rama chandraiah, S/o Ramaiah, R/o D.No. 64-6-1/25, Durgapuram, Vijayawada.

పై నెంబరు ఐ.పి.లో మీరు 1వ, 2వ మరియు 4వ రెస్పాండెంట్స్ అయిన మీకు పై ఐ.పి.లో సమన్లు పంపగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా సదరు ఐ.పి. సంగతులు తెలియజేయవలసినదిగా పై కోర్టువారు ఆదేశించియున్నారు. కావున ది.8-8-2023 తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, మీ న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : ది.8-8-2023
విజయవాడ
తేది:20-7-2023

P.Satish Babu, B.Com, LL.B.,
Advocate,
D.No.3-18, S.N.Palem,
Bapulapadu Mandal,
Krishna Dist.-521105,
Ph : 9705820092.

పాముకాటుకు చనిపోకుండా వైద్య సేవలందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో పాము కాటుకు గురై ఎవరూ చనిపోకుండా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డి ఆర్ ఓ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి వైద్య ఆరోగ్యం, జగనన్న సురక్ష, స్పందన జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాముకాటుకు గురై ఎవరు కూడా చనిపోరాదని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో పాముకాటు మందు అందుబాటులో ఉంచాలన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి పాముకాటుకు గురైన వ్యక్తికి సకాలంలో సరైన వైద్యం చేసి ఆదుకోవాలని సూచించారు. అనంతరం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సామాజిక ఆరోగ్య కేంద్రాలు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రులు ఫ్యామిలీ ఫిజీషియన్ల వద్ద పాముకాటు విరుగుడు (యాంటీ వీనం) మందు అందుబాటులో సిద్ధంగా ఉంచామన్నారు. పాముకాటుకు గురైన వ్యక్తి ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే తక్షణమే వైద్యం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. వారికి చికిత్స చేసేందుకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి అన్ని విధాల శిక్షణ ఇచ్చామన్నారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ గీతా బాయి తదితర అధికారులు పాల్గొన్నారు.

'స్పందన' అర్జీలు సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : స్పందన అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, ఆర్డిఓ ఐ. కిషోర్ లతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి పలు ప్రాంతాల ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించారు. సంబంధిత అధికారులను పిలిపించి అర్జీల పరిష్కారంపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ డ్వామా పిడిలు పిఎస్ఆర్ ప్రసాద్, జి వి సూర్యనారాయణ, డిపిఓ నాగేశ్వర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య,



డిఎస్ఓ పార్వతి, ముడా వీసి రాజ్యలక్ష్మి, డిఎం హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, డీఈవో తెహరా సుల్తానా డి సి హెచ్ ఎస్ ఇందిరా దేవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ జగన్నాథరాజు, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు పంచాయతీరాజ్ ఎస్ ఈ విజయకుమారి, ఉద్యాన అధికారి జే. జ్యోతి, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు , తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం కలపటం గ్రామంలోని దళితవాడలో ఉన్న ప్రైమరీ స్కూల్‌లో సోమవారం విద్యార్థులకు కలపటం గ్రామ సర్పంచ్ ఐనాలా శ్రీనివాస్ రావు సొంత ఖర్చులు తో బాల, బాలికలకు, నోట్బుక్స్, పలకలు, పెన్నులు, పెన్సిల్స్, కాపీ రైటింగ్ బుక్స్ అందచేశారు ఈ కార్యక్రమం లో స్కూల్ చెర్మన్, స్కూల్ ప్రదానో పాద్యులు, విద్యార్థులు తల్లీదండ్రులు పాల్గొన్నారు.

శ్మశాన భూమి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : దళితవాడ స్మశానభూమిని ఆక్రమించి సాగు చేస్తున్న రైతులపై ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవాలని 'స్పందన'లో కష్ణాజిల్లా కలెక్టర్ కి సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ వినతిపత్రం అందించారు. ఉయ్యూరు మండలం, గండిగుంట గ్రామశివారు, ఆనందపురం దళితవాడకు స్మశాన భూమిగా కేటాయించబడిన 23 సెంట్ల ప్రభుత్వ భూమిలో చిన ఓగిరాల గ్రామానికి చెందిన వారు పంటలు సాగుచేస్తున్నారని, వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు.

ఎన్‌సిసితో విద్యార్థులకు క్రమశిక్షణ

- డిప్యూటి ఎన్‌సిసి డైరక్టర్ జనరల్ వియం రెడ్డి

ప్రజాశక్తి-గన్నవరం : ఎన్‌సీసీలో విద్యార్థులు చేరితే క్రమశిక్షణ తో కూడిన విద్య అలవర్చుకుంటారని ఎన్‌సిసి ఆంధ్ర, తెలంగాణా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వియం. రెడ్డి అన్నారు. సోమవారం గన్నవరం ఎన్టీఆర్ వెటర్నరీ కాలేజీ లోని ఎన్ సీసీ క్యాంపస్‌ను అయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎన్ సీసీ లోచేరి సి సర్టిఫికెట్ వస్తే ఉద్యోగ లలో రిజర్వేషన్లు ఉపయోగపడుతుందన్నారు.ఇక్కడ ఎన్ సీసీ విద్యార్థులకు గుర్రపు స్వారీ శిక్షణ కల్పించి శిక్షణ పూర్తి అయిన వారికి సర్టిఫికెట్స్ జారీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి డైరెక్టర్ సంజయ్ గుప్త,గ్రూప్ కమాండర్ ఏ కె రిషి, కమాండింగ్ ఆఫీసర్ సంజయ్ జాధవ్,గన్నవరం వెటనరీ సైన్స్ అసోసియేట్ ఎన్ సీసీ ఆఫీసర్ డా ఎల్ జయబల్, పాల్గొన్నారు.

31తో రైతు భరోసా గడువు ముగింపు

ప్రజాశక్తి-ఘంటసాల : కౌలు రైతులు, దేవస్థానం భూములు సాగు చేసే రైతులు వైఎస్సార్ రైతు భరోసా పథకం పొందటానికి తుది గడువు ఈనెల 31వ తేదీతో ముగుస్తుందని మండల వ్యవసాయాధికారి కె.మురళీకష్ణ తెలిపారు. సోమవారం ఘంటసాలలో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ రైతు భరోసా పథకం కింద సంవత్సరానికి రూ.13,500ల లబ్ధి పొందేందుకు రైతులు గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి పంట సాగు హక్కు పత్రం (కౌలు కార్డు), తీసుకోవటం లేదా రెన్యువల్ చేయించుకోవాలని తెలిపారు. అనంతరం సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకుడిని సంప్రదించి రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేయించుకోవాలని, తదుపరి అర్హులైన రైతులకు వైఎస్సార్ రైతు భరోసా పథకం తాలూకా లబ్ధి ఆధార్ అనుసంధానం కాబడిన బ్యాంక్ ఖాతాలో జమ చేయటం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ఘంటసాల మండలంలో 1767 మంది కౌలు రైతులను గుర్తించి పంట సాగ దారు హక్కు పత్రాలను మంజూరు చేయటం జరిగిందని తెలిపారు. 184 మంది కౌలు రైతులు వివరాలు వైఎస్సార్ రైతు భరోసా ఫోర్టల్లో నమోదు చేయటం జరిగిందని, మిగిలిన కౌలు రైతులు కూడా గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి కౌలు కార్డు తీసుకుని వెంటనే తుది గడువు లోపు రైతు భరోసా కేంద్రంలోని విఏఏను సంప్రదించాలని తెలిపారు. మరింత సమాచారం కొరకు సంబంధిత వీఆర్వో లేదా విఏఏను సంప్రదించాలని తెలిపారు.

కొండలమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలోని శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంకు భక్తులు సమర్పించిన కానుకలను సోమవారం లెక్కించారు. 63 రోజులకు గాను రూ.31,60,043.00, బంగారం 79 గ్రాములు, వెండి 3-050 గ్రాములు వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లేటికోట పెద్దింట్లమ్మ దేవస్థానం కార్య నిర్వహణ అధికారి కే వి గోపాలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం వీర వెంకట కష్ణమూర్తి, దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబు, సభ్యులు పామర్తి వెంకట స్వామి , కొమ్మనబోయిన రవి శంకర్ పాల్గొన్నారు.

అయ్యంకి వెంకట రమణయ్యకు నివాళి

ప్రజాశక్తి - మొవ్వ : గ్రంథాలయ ఉద్యమ పితామహులు పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య 133వ జయంతి వేడుకలు మొవ్వ మండలంలోని స్వగ్రామమైన అయ్యంకి లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మనుమడు విశ్రాంత ప్రొఫెసర్ అయ్యంకి మురళీకష్ణ తాత గారి జ్ఞాపకార్థం పంచాయతీ పరిధిలోని వాలంటీర్లు వినియోగించుకునేందుకు బయోమెట్రిక్ మిషన్లను కొనుగోలుకు నిధులు అందజేశారు. అలాగే అయ్యంకి గ్రామంలో ప్రధాన రహదారిపై నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.ఆ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ వేడుకలలో భాగంగా తొలుత వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు, గ్రంథాలయాల నిర్వహణ మనుగడ కోసం ఆయన నిర్వహించిన ఉద్యమం తో రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాలను వేలాదిమంది ఉపయోగించుకుంటున్నారని వక్తలు పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ నాగనబోయిన సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాజులపాటి పార్వతి, వైస్ సర్పంచ్ రాజులపాటి సుబ్బారావు, పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి వక్కలగడ్డనరసింహారావు పాల్గొన్నారు.

మణిపూర్ నిందితులను కఠినంగా శిక్షించాలని ధర్నాలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : మణిపూర్‌లో జరిగిన అత్యాచారాలపై నిందితులను కఠినంగా శిక్షించాలని, కుకి గిరిజన తెగలపై జరుగుతున్న మారణకాండను నిరోధించాలని జిల్లా మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో ఉయ్యూరు ప్రధాన కూడలిలో నిరసన ధర్నా నిర్వహించారు. గత కొన్ని నెలలుగా ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌లో హిందూ మతోన్మాదులు హింసాత్మక ఘటనలకు పాల్పడుతుంటే కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తుందని ప్రతిచోట మహిళలే బలవుతున్నారని మహిళా నాయకురాలు బి. వేణు కుమారీ అన్నారు. దళిత గిరిజన ఆదివాసి మహిళల మీద రోజు రోజుకు దాడులు పెరుగుతుంటే వాటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమయ్యిందని జిల్లా ఉపాధ్యక్షురాలు బి. కీర్తి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏ సునీత ఎం ప్రియాంక స్రవంతి ప్రియా తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఆదివాసి మహిళలపై సామూహిక అత్యాచారాలు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మణిపూర్‌లో శాంతి ని నెలకొల్పాలని ఉయ్యూరు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఎస్. విజయ్ కుమార్‌కు దళిత ఐక్య వేదిక తరుపున వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో పినమల నాగకుమార్, ఎంజీ రవికుమార్, మట్టా జగన్, కొక్కిలిగడ్డ ప్రదీప్, మట్టా హనక్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** మణిపూర్ లో మహిళలపై అత్యాచారం చేసి హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎల్ఐసి ఉద్యోగుల కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి,జి. కిషోర్ కుమార్,మాట్లాడుతూ మణిపూర్ లోని జాతుల కలహాలు ఇద్దరు యువతులను వివస్త్రులను చేసే స్థాయికి దిగజారుతుంటే విశ్వ గురువులమని ప్రగల్భాలు పలికే పెద్దలు ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తగు రీతిలో స్పందించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, మచిలీపట్నం అధ్యక్షుడు, జె.సుధాకర్, డివిజన్ నాయకులు, టి.చంద్రపాల్, ఎల్.రాజశేఖర్, వి.ఆర్.ఎన్.ఠాగూర్, మచిలీపట్నం బ్రాంచిల కార్యదర్శిలు, వై.స్వామినాధ్, ఎస్.వి.రత్నారావు, బిహెచ్.మాధుర్ పాల్గొన్నారు.



ఉయ్యూరులో...



మచిలీపట్నంలో...



పోరంకిలో...

మణిపూర్‌లో అల్లర్లను అరికట్టాలి

ప్రజాశక్తి-గుడివాడ : మణిపూర్‌లో జరుగుతున్న అల్ల ర్లను అరికట్టి శాంతిభద్రతలు నెలకొనెల కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలు పార్టీల నేతలు విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక అంబేద్కర్ భవనంలో మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లపై పొంగులేటి జయరాజు ఆధ్వర్యంలో రాజకీయపార్టీల, దళిత సంఘుల, పాస్టరలతో కలసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాల ముందు తలదించుకునే విధంగా మణిపూర్లో సంఘ టనలు జరుగుతున్నాయన్నారు. మణిపూర్‌లో గిరిజన తెగలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు మరలా పునరావతం కాకుండా చూడలన్నారు. ఈ నెల 27వ తేదీన పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు మండలి హనుమంతరావు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌సిపి రెడ్డి, టిడిపి నాయకులు కంచర్ల సుధాకర్, గుత్తా చంటి, వైసిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, దళిత సంఘాల నాయకులు, పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు. అలాగే మణిపూర్‌లో జరుగుతున్న హింసాత్మక సంఘటనలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని ఇండియన్ దళిత్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్‌డివో పద్మావతికి విన్నతి పత్రాన్ని అందజేశారు. యూనియన్ నాయకుడు దారం ఉపేంద్ర పాల్గొన్నారు.

31న శాంతియుత ర్యాలీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మణిపూర్‌లో గత 80 రోజులుగా దహనాలు, దాష్టికాలు, మారన ఖండాలాంటి హింసాత్మక ఘటనలు జరుగుతుంటే ఇప్పటి వరకు కేంద్రం గానీ, ఆ రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు స్పందించడం లేదని మచిలీపట్నం ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్, ఫెడరేషన్ సభ్యులు ప్రశ్నించారు. సోమవారం స్థానిక హైని చర్చ్‌లో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మణిపూర్ లో ఘటనల పై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా నోరు ఇవ్వకపోవడం దేశ భవిష్యత్తు ఎలా ఉండబోతుందో అర్థమవుతుందని అవేదన వ్యక్తం చేశారు ముగ్గురు స్త్రీలను వివస్త్రను చేసి ఊరేగించి పొలంలోనికి తీసుకువెళ్లి మాన భంగం చేసి చంపారని, సుమారు మూడు నెలలైనా ప్రభుత్వం స్పందించకపోగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇలాంటివి వందకు పైగా జరిగాయని, అందుకని ఇంటర్నెట్ సేవలను నిలిపి వేసామని చెప్పటం హాస్యాస్పదం అన్నారు. 31వ తేదీ సోమవారం బందర్ లో శాంతియుత ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకా విజయ రాజు, రెవ. ఐపీసీ కరణ్ కుమార్ ,నాగిశెట్టి డానియల్ ,రాజేష్,లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసి తెగలపై దాడులు చేసి మహిళలను వివస్త్రాలను చేసి అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆ చర్యకు నిరసనగా సోమవారం పంచాయతీ పరిధిలోని వందలాయి చెరువు గ్రామం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. జై భీమ్ భారత్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సముద్రాల అంబేద్కర్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆ పార్టీ నాయకు రాలు ఏలేటి విజయ, కర్ర సుజాత పాల్గొన్నారు. **పెనమలూరు :** తాడిగడప మున్సిపాలిటీ ఐద్వా మహిళా సంఘం, డివైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో పోరంకిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పెనమలూరు మండలం ఐద్వా మహిళా సంఘం కార్యదర్శి పుసులూరి పాతాళ లక్ష్మి మాట్లాడుతూ మణుపూర్ రాష్ట్రంలో కొన్ని నెలలుగా మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలకి, ముస్లిం మీద క్రైస్తవుల మీద జరుగుతున్న దాడులకు అక్కడ ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. పుసులూరి లక్ష్మీనారాయణ, పెనమలూరు మండలం డివైఎఫ్ఐ కార్యదర్శి, ఉప్పాడ త్రిమూర్తులు సిఐటియు పెనమలూరు మండలం కార్యదర్శి, విసం సోమశేఖర్, డివైఎఫ్ఐ నాయకులు, సిహెచ్ భవాని, ఉప్పాడ ఈశ్వరి, దిశరిరమణమ్మ, విసం రమణమ్మ, తరిగొప్ప లావణ్య, లక్ష్మీ ప్రసన్న, వై సరళ, జోజిమేరీ, దిశరి సింహాచలం,సిహెచ్ రాంబాబు, పి సత్యనారాయణ, చెప్పా మోహన్, ప్రగడ ఉపేంద్ర, గుంజి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



18వ డివిజన్‌లో ప్రజా బ్యాలెట్



పటమటలో...



50వ డివిజన్‌లో....



కృష్ణలంకలో...

విద్యుత్ భారాలపై మరో పోరాటం

సిపిఎం ప్రజా బ్యాలెట్లో నేతలు బాబూరావు, కాశీనాథ్

ప్రజాశక్తి-విజయవాడ: ప్రభుత్వాలు ప్రజలపై మోపుతున్న విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం పలుచోట్ల ప్రజా బ్యాలెట్ నిర్వహించారు. బీసెంట్ రోడ్డులోని చేపలమార్కెట్ సెంటర్‌లో నిర్వహించిన ప్రజాబ్యాలెట్ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ విద్యుత్ భారాలపై ప్రజలు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్యాస్ సబ్సిడీలు పూర్తిగా ఎత్తేసినట్లు విద్యుత్‌కు ఇచ్చే సబ్సిడీలు కూడా ఎత్తేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నారన్నారు. విద్యుత్ ఛార్జీలపై ఈ నెల 25వ తేదీ వరకు ప్రజాబ్యాలెట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సెంట్రల్ కార్యదర్శి బి.రమణారావు, కమిటీ సభ్యులు కె.దుర్గారావు, వై.సుబ్బారావు, బి.లక్ష్మణరావు, కె.వెంకటేశ్వరెడ్డి, హాకర్స్ యూనియన్ బూలోకం, సిహెచ్.మురళీ, నాయకులు హేమంత్, కొండ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై విద్యుత్ భారాలు మోపితే బషీర్‌బాగ్ లాంటి మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాల్సి వస్తోందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ హెచ్చరించారు. రాణిగారితోట సిపిఎం 17, 18 డివిజన్ల పరిధిలో ప్రజాబ్యాలెట్ నిర్వహించారు. కాశీనాథ్ మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర ధరలు, మరోపక్క విద్యుత్ ఛార్జీలతో ప్రజలు సతమతమవుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ భారాలను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పు నగర కమిటీ సభ్యులు టి.చంద్రశేఖర్, డి.వరప్రసాద్, వై.కృష్ణ, వై.అప్పలనాయుడు, కందుకూరి వెంకటేశ్వరరావు, మోహనరావు, ఈశ్వర్, ఎ.కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కృష్ణలంక 21వ డివిజన్ సుందరయ్య గ్రంథాలయం సెంటర్‌లో సిపిఎం తూర్పు జోన్ నగర కమిటీ సభ్యులు కోరాడ రమణ, కొరివి శివాజీ, కోరాడ నారాయణ, కసరి లక్ష్మణ, నాని తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: 14వ డివిజన్‌తో పాటు పటమటలోని పలు ప్రాంతాలలో ప్రజాబ్యాలెట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఈస్టు సిటీ కమిటీ సభ్యులు వి.గురుమూర్తి, డి.రవీంద్ర, వై.ఏడుకొండలు, నాంచారయ్య, ఎస్.కె.మస్తాన్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-సింగ్‌నగర్:** డాబా కోట్లు సెంటర్ వద్ద నిర్వహించి కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి ఎస్‌కె నిజాముద్దీన్, పిఎస్ఎన్ మూర్తి, యు.దుర్గారావు, ఎస్.నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. వాంబేకాలనీ 60 డివిజన్లో జరిగిన కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ సభ్యులు షేక్ పీరుసాహెబ్, ఎస్.అప్పన్న, జై.కల్యాణ్, ఎన్.మహేష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వన్‌టౌన్:** విద్యుత్ ఛార్జీల పెంపు పట్ల ప్రభుత్వం తీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, వెంటనే ఛార్జీల భారం తగ్గించాలని సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. 50వ డివిజన్ మహంతీపురం ఖాదర్ సెంటర్‌లో ప్రజా బ్యాలెట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ నాయకులు జి.సుబ్బారెడ్డి, కె.లక్ష్మణ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. 51వ డివిజన్‌లో నిర్వహించిన ప్రజా బ్యాలెట్‌లో సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కె.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విజయవాడ: కృష్ణలంక 21వ డివిజన్ సత్యం హోటల్ సెంటర్‌లో ఆదివారం ప్రజాబ్యాలెట్ నిర్వహించారు. కృష్ణలంక ఏరియాలోని పలు డివిజన్ల విద్యుత్ వినియోగదారులతో పాటు ఆయా తరగతుల ప్రజలు పాల్గొని పెరిగిన విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల బిగింపును నిలుపుదల చేయాలని ప్రజా బ్యాలెట్ ద్వారా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, డివిజన్ కార్యదర్శి కోరాడ రమణ, 20వ డివిజన్ కార్యదర్శి కె లక్ష్మీనారాయణ, నాయకులు వి గోపి, ఎ లక్ష్మణ, బి సూరిబాబు, కె సత్యం, ఎల్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సంతానలేమి సమస్యలకు ఆస్క్ ఒయాసిస్ ఫెర్టిలిటీ ప్రారంభం

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్శిటీ

సంతానలేమితో బాధపడుతున్న జంటల కోసం 'ఆస్క్ ఒయాసిస్ ఫెర్టిలిటీ' పేరుతో ఎఐ ఆధారిత ప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించినట్లు ఒయాసిస్ ఫెర్టిలిటీ క్లినికల్ హెడ్ డాక్టర్ సుజాత వెల్లింకి అన్నారు. నగరంలోని ఒయాసిస్ హాస్పటల్‌లో సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఒయాసిస్ ఫెర్టిలిటీ ఆధ్వర్యంలో సంతాన సాఫల్యత గురించి ఐవిఎఫ్ గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఆస్క్ ఒయాసిస్ అన్ని సంతానోత్పత్తి సమస్యలకు సంబంధించిన ప్రశ్నల కోసం ఖచ్చితమైన లోతైన సమాచారాన్ని అందించడానికి ప్రత్యేకంగా రూపొందించబడిన వేదిక అన్నారు. ఇప్పటికే వేలాది జంటలు ఐవిఎఫ్ ద్వారా వారి సొంత జన్యుసంబంధమైన బిడ్డను కలిగి ఉండటానికి ఐవిఎఫ్ ఎంతో దోహదపడిందని అన్నారు. ఐవిఎఫ్ ద్వారా పది మిలియన్ల మందికిపైగా పిల్లలు జన్మించారన్నారు. కాబట్టి గర్భం దాల్చకపోతే ఫెర్టిలిటీ నిపుణులను సంప్రదించి తమ సమస్యకు పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒయాసిస్ ఫెర్టిలిటీ రీజనల్ ఆపరేషన్స్ మేనేజర్ బి.వినోద్, ఓయాసిస్ ఫెర్టిలిటీ విజయవాడ సెంటర్ మేనేజర్ కరుణశ్రీ పాల్గొన్నారు.

7న తిరుపతిలో ఒబిసి మహాసభ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

చట్ట సభల్లో బిసిలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని, బిసిల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆగస్టు 7వ తేదీన తిరుపతిలో ఒబిసి మహాసభ నిర్వహించనున్నట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. నగరంలోని ఓ హోటల్లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో బిసిలకు మొదటిసారిగా విద్యా రంగంలో 27 శాతం రిజర్వేషన్ అమలు జరిగిన రోజు ఆగస్టు 7 అన్నారు. ఈ సందర్భంగా ప్రతిఏటా ఆగస్ట 7న ఒబిసి మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. 8వ జాతీయ మహాసభ తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరుగుతుందని అన్నారు. ఈ సభకు దేశవ్యాప్తంగా 50 వేల మందికి పైగా పాల్గొంటారని తెలిపారు. పార్లమెంట్లో ప్రాతినిధ్యం వహిస్తున్న దేశవ్యాప్తంగా 36 రాజకీయ పార్టీలను ఆహ్వానించినట్లు చెప్పారు. ఈ మహాసభలో బిసిల సమస్యలను చర్చించి, డిమాండ్ల సాధనకు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన సంకరరావు, బిసి సంఘాల జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, జాతీయ నాయకులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



రెండో ఫ్లైఓవర్, సబ్‌వేను నిర్మించండి

సింగ్‌నగర్ ఫ్లైఓవర్ సాధన కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-విజయవాడ: సింగ్‌నగర్ రైల్వే ట్రాక్‌పై రెండో ఫ్లైఓవర్, వాంబేకాలనీ రైల్వే ట్రాక్ కింద సబ్‌వే నిర్మించటానికి చర్యలు చేపట్టాలని సింగ్‌నగర్ రెండో ఫ్లైఓవర్ సాధన కమిటీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కస్తూరిబాయిపేటలోని బెల్లపు శోభనాద్రి గ్రంథాలయంలో ఫ్లైఓవర్ సాధన కమిటీ కన్వీనర్ ఎంవి ఆంజనేయులు సోమవారం విలేకరులతో మాట్లాడారు. రైల్వే ట్రాక్‌కు ఉత్తరం వైపున 1.5 లక్షల మంది నివశిస్తున్నారని, ప్రస్తుత ట్రాఫిక్‌కు ఉన్న ఒక్క ఫ్లైఓవర్ సరిపోవడంలేదని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రెండవ ఫ్లైఓవర్ నిర్మిస్తేనే సింగ్‌నగర్ ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ అంశంపై కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారన్నారు. ఫ్లైఓవర్ సాధన కమిటీ అందజేసిన వినతిపత్రం ఆధారంగా రైల్వే అధికారులు స్థల పరిశీలన చేశారన్నారు. వాంబే కాలనీ వద్ద నాలుగు మీటర్ల వెడల్పు గల సబ్ వే నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిపాదన వస్తే రెండో ఫ్లై ఓవర్ నిర్మాణం చేసే అంశాన్ని



సమావేశంలో మాట్లాడుతున్న సాధన కమిటీ కన్వీనర్ ఆంజనేయులు

పరిశీలిస్తామని రైల్వేశాఖ చెప్పిందన్నారు. అయితే కనీసం పది మీటర్లు ఉండాలని రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రైల్వే అధికారులకు ప్రతిపాదనలు వెళ్లే విధంగా చూడాలని ఎమ్మెల్యే విష్ణు, ఎమ్మెల్సీ లక్ష్మణరావులను కోరారు. ఈ సమావేశంలో ఫ్లైఓవర్ సాధన కమిటీ నాయకులు వి.సాంబిరెడ్డి, వి.శ్రీనివాస్, వి.సుందరరామరాజు, అవనిగడ్డ పున్నారావు, కాశీ విశ్వేశ్వరరావు, పి.సాంబిరెడ్డి యం.ఎన్ పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరెడ్డికి అక్కినేని అంతర్జాతీయ పురస్కారం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: నగరానికి చెందిన అంతర్జాతీయ ఫొటోగ్రాఫర్, ఫొటోగ్రఫీ రంగంలో విశేష కృషి చేస్తున్న తమ్మా శ్రీనివాసరెడ్డికి అక్కినేని అంతర్జాతీయ ప్రత్యేక



పురస్కారం అందచేయనున్నట్లు అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వ్యవస్థాపక అధ్యక్షులు తోటకూర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏటా వివిధ రంగాల్లో ప్రముఖులకు అక్కినేని ఫౌండేషన్ అంతర్జాతీయ పురస్కారాలను అందచేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ఈ ఏడాది సెప్టెంబరు 23వ తేదీన గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అక్కినేని శత జయంతి ఉత్సవాలు జరుగతాయన్నారు. ఇందులో వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి అక్కినేని అంతర్జాతీయ అవార్డు అందజేస్తామని తెలిపారు. ఈ ఏడాది ఫొటోగ్రఫీ రంగంలో విశేష కృషి చేసిన శ్రీనివాసరెడ్డికి అక్కినేని అంతర్జాతీయ ప్రత్యేక పురస్కారాన్ని అందజేయనున్నట్లు తెలిపారు.

రేపు గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విజయవాడ నగరంలో యునిఎక్స్ పర్ట్స్ అధ్వర్యంలో ఈ నెల 26వ తేదీ బుధవారం ఉదయం 11



గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విజయవాడ బందర్ రోడ్‌లోని హోటల్ పర్చున్ మురళి పార్కులో యునిఎక్స్ పర్ట్స్ గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు యూనిఎక్స్ పర్ట్స్ ఆపరేషన్ హెడ్ (ఆంధ్రప్రదేశ్) చైతన్య వాడవల్లీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బెంజ్‌సర్కిల్ వద్ద గల విజయావాడ బ్రాంచి అఫీసులో బ్రోచర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాల్లో విద్యనభ్యసించాలనే విద్యార్థులు గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విదేశాలకు చెందిన పలు విశ్వవిద్యాలయాలు పాల్గొంటున్నాయని చెపాపరు. మరిన్ని వివరాల కోసం 8978787855కు సంప్రదించాలని కోరారు.

విజయవాడలో 'బేబి' సందడి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ : విజయవాడలో బేబి చిత్ర బృందం సందడి చేసింది. చిత్రాన్ని ఆదరించినందుకు ప్రేక్షకులకు హీరో ఆనంద్ దేవరకొండ, హీరోయిన్ వైష్ణవి, హీరో విరాజ్ అశ్విన్ కృతజ్ఞతలు తెలిపారు. బేబి చిత్రం ప్రమోషన్స్‌లో భాగంగా సోమవారం రాజ్ యువరాజ్ థియేటర్‌లో ప్రేక్షకులతో చిత్ర బృందం మమేకమైంది. ఈ సందర్భంగా ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ చిత్రం ప్రమోషన్‌లో భాగంగా నెల్లూరు నుంచి తమ విజయయాత్ర ప్రారంభమైందని చెప్పారు. ఈ చిత్రానికి ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారని, చిన్న చిత్రాన్ని విజయవంతం చేసిన ప్రేక్షకులకు రుణపడి ఉంటామని ఆయన పేర్కొన్నారు. వైష్ణవి క్యారెక్టర్‌కి మూవీలో అందరూ చప్పట్లు కొడుతున్నారని తెలిపారు. కథ విన్నప్పుడు చాలా కొత్తదనంగా అనిపించిందన్నారు. వైష్ణవి మాట్లాడుతూ బేబి చిత్రంలో అవకాశం రావడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. విరాజ్ అశ్విన్ మాట్లాడుతూ ఈ చిత్రంలో నటించడానికి అవకాశం రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకుడు సాయి రాజేష్, నిర్మాత ఎస్‌కెఎన్ పాల్గొన్నారు.

